రాజధాని వార్తలు
RAJADHANI VARTALU
Ph: 0866-2452129, Vijayawada
9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015
అమరావతి(Amaravati) సంపుటి(Vol):7 సంచిక(Issue):14 పేజీలు(Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 21-ఆదివారం 27, మార్చ్ 2022

రాజధాని ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలను నమ్మిస్తోన్న వారు మరోసారి ఆలోచించాలి !?

అభివృద్ధి కేంద్రీకృతం కావాలని ఎవరూ కూడా కోరటంలేదు. అన్ని ప్రాంతాలలో అభివృద్ధి జరగాలి. వివిధ కంపెనీలు రావాలి. స్థానిక కంపెనీలను ప్రోత్సాహించాలి. యువతకు అవకాశాలు కల్పించాలి. విద్య, ఉద్యోగ కల్పన అన్ని జిల్లాల్లో జరగాలి

– రాజధాని వార్తలు

పోలవరంపై సీఎం జగన్ ప్రసంగం

పోలవరం ఎత్తుపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేస్తున్న రొద్దాంతంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, శాసన సభ సమావేశాల్లో ఎండగట్టారు. మంగళవారం సభలో పోలవరంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా.. ప్రాజెక్టుకు సంబంధించిన పనుల గురించి వివరిస్తూనే, ప్రతిపక్ష నేత చేస్తున్న తప్పుడు ప్రచారాలను సూటిగా ప్రశ్నించారు సీఎం వైఎస్ జగన్.

చంద్రబాబు పాలనలో స్పిల్‌వే కాంక్రీట్ శంకుస్థాపన, ఐకానిక్ బ్రిడ్జ్ అండ్ కాఫర్ డ్యామ్ పనుల పేరిట మరో శంకుస్థాపన, పునాది అయిపోయిందని ఇంకో శంకుస్థాపన, స్పిల్‌వేలో గేట్లకు సంబంధించిన పనులకు సంబంధించిన ఓ శంకుస్థాపన..ఇలా అవసరం లేని శంకుస్థాపనలతో కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందని గుర్తు చేశారు సీఎం జగన్. గేట్లకు సంబంధించిన.. స్పిల్‌వేలో గ్యాలరీ వాక్ అంటూ కుటుంబ సభ్యులతో ఫ్యామిలీటూర్ చేశారని, తద్వారా పోలవరం పనులు పూర్తయ్యాయనే భ్రమను జనాల్లో కలిగించే ప్రయత్నం చేశారన్నారు సీఎం జగన్. ఇవి మాత్రమే కాదు..

ఎన్నికలకు ముందు ప్రజలను మభ్యపెట్టాలనే ఉద్దేశంతో.. రూ.100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బస్సుల్లో జనాలను పోలవరం తరలించారని, 'జయము జయము చంద్రన్న' పాటతో ప్రత్యేకంగా భజన సైతం చేయించుకున్నారని సీఎం జగన్ ఎద్దేవా చేశారు. ఆ సమయంలో జయము జయము చంద్రన్న పాట ప్లే కాగా.. సభ మొత్తం నవ్వులు పూశాయి. కమీషన్ల కోసం కక్కుర్తి పడే ప్రాజెక్టును చంద్రబాబు తన చేతుల్లోకి తీసుకున్నారని, పైగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన గొంతు నొక్కారని సీఎం జగన్ గుర్తు చేసుకున్నారు. తమ పాలనలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన మెజార్టీ

పనులు పూర్తి చేసినట్లు.. పూర్తి వివరాలను సభకు వెల్లడించారు సీఎం జగన్. 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలకు గట్టిగా బుద్ధి చెప్పారని, ఇప్పుడు చేస్తున్న కుట్రలకు వచ్చే ఎన్నికల్లో కుప్పంలోనూ బాబుకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు.

వక్రీకరణ, అబద్ధాలపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నారని సీఎం వైఎస్ జగన్ అన్నారు. తాను విజనరి అని చెప్పుకునే చంద్రబాబు వల్లే ప్రాజెక్టుకు కష్టాలు వచ్చాయన్నారు సీఎం జగన్. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నామని చంద్రబాబుకు ఎవరు చెప్పారు? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు ఒక్క ఇంచు కూడా తగ్గించమని సీఎం జగన్ సభాముఖంగా స్పష్టం చేశారు.

చంద్రబాబే ఎత్తు తగ్గుతున్నారు: సీఎం జగన్

పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే పూర్తి చేయకుండానే కాఫర్ డ్యామ్ కట్టారని, మధ్యలో మూడు పెద్ద ఖాళీలు వదిలి పెట్టారని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రగతిపై స్వల్ప కాలిక చర్చలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆర్థిక నష్టంతో పాటు నిర్మాణంలో విపరీతమైన జాప్యం జరిగిందని తెలిపారు.

దిగువ కాపర్‌డ్యామ్‌కు కూడా భారీ నష్టం వాటిల్లిందని, పునాదిపైన, లోపల కలిపి 35.6 మీటర్ల మేర గుంట ఏర్పడిందని తెలిపారు. చంద్రబాబు తప్పిదాలతోనే పోలవరానికి ఈ పరిస్థితి వచ్చిందని సీఎం జగన్ అన్నారు. వక్రీకరణ, అబద్ధాలపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తాను విజనరి అని చెప్పుకునే చంద్రబాబు వల్లే ప్రాజెక్టుకు కష్టాలు వచ్చాయని తెలిపారు. కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్టును తన చేతుల్లోకి తీసుకున్నారు. 2013-2014 అంచనాల ప్రకారమే ప్రాజెక్టు కడతామని చెప్పారని అన్నారు. దీనిపై ప్రశ్నిస్తే అప్పట్లో అసెంబ్లీలో తమ గొంతు నొక్కారని అన్నారు.

పోలవరం ప్రాజెక్టు కాదు.. చంద్రబాబే ఎత్తు తగ్గుతున్నారని తెలిపారు. చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో కూడా చంద్రబాబుకు ఓటమి తప్పదని అన్నారు. ప్రత్యేక హోదాను తొక్కుపెట్టి పోలవరం ప్రాజెక్టును తీసుకున్నారని చెప్పారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నామని చంద్రబాబుకు ఎవరు చెప్పారు? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు ఒక్క ఇంచు కూడా తగ్గించమని సీఎం జగన్ తెలిపారు.

పోలవరం టూర్ పేరుతో రూ.100 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని సీఎం జగన్ తెలిపారు. పోలవరం వద్ద తన అనుచరులతో చంద్రబాబు భజన చేయించుకున్నారని చెప్పారు. 2023 ఖరీఫ్ కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. ఉక్కు సంకల్పంతో పోలవరం నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. కేంద్రం సమకారంతో ఆర్‌అండ్‌ఆర్ పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం వద్ద వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును వైఎస్సార్‌కు అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును తన తండ్రి వైఎస్సార్ ప్రారంభించారని ఆయన వారసుడిగా కచ్చితంగా ప్రాజెక్టును తాను పూర్తి చేస్తానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

సీఎం జగన్‌ను కలిసిన క్రీడాకారిణి షేక్ సాదియా అల్మస్

రాజధాని వార్తలు, అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ఏషియన్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ విన్నర్ షేక్ సాదియా అల్మస్ కలిశారు. షేక్ సాదియా అల్మస్ గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి. టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లో 2021 డిసెంబర్‌లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో ఆమె 3 స్వర్ణ పతకాలు, 1 రజత పతకం సాధించారు. షేక్ సాదియాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని సీఎం జగన్ ప్రకటించారు.

అదే విధంగా మంగళగిరిలో పవర్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, క్రీడాశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, షేక్ సాదియా తండ్రి సంధాని, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ వాకేషనల్ మంత్ ముగింపు వేడుకలు ... 2లో

- రోటరీ వాకేషనల్ మంత్ విశిష్ట పురస్కారాన్ని అందుకున్న గౌరవ జస్టిస్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్
- రోటరీ సేవలను గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూడా విస్తరించాలి
- జస్టిస్ సి. హెచ్. మానవేంద్రనాథ్ రాయ్

వైఎస్ఆర్‌కు భారతరత్న...

- దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ కు భారతరత్న ఇవ్వాలని వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, టిడ్కో డైరెక్టర్ కానూరి నాగేశ్వరి...

రాజధాని వార్తలు, డెస్క్:

భారత దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ,రాష్ట్ర శాసనసభ, శాసనమండలి, పార్లమెంటు సభ్యులకు విన్నవించుకుంటున్నానని గుంటూరు కు చెందిన కానూరి నాగేశ్వరి తెలిపారు. ప్రస్తుతం వైస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా, టిడ్కో డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న నాగేశ్వరి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగు ప్రజల జీవితాలపై చెరగని ముద్ర వేశారన్నారు. 2003లో మండువేసవిలో దాదాపు 1467 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి మొదలుపెట్టిన ప్రజా రంజక పథకాలలో కొన్ని మీకొరకు...

ప్రాణాలు నిలిపిన ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పెన్షన్లు, అభయ హస్తం, ఉచిత విద్యుత్, పావలా వడ్డీ... ఇందిర క్రాంతి పథకం, వ్యవసాయం, ఫీజు రియంబర్స్మెంట్, మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు, భూ పంపిణీ. ఇందిర ప్రభ, ఇంద్రమ్మ గ్రామాలు, ఇందిరమ్మ ఇల్లు... రాజీవ్ గృహకల్ప, జలయజ్ఞం...

డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తి, ఆయన ఆశయాల సాధనకు, బహుజనుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. కుల, మత, వర్గ, వర్ణ రాజకీయాలకతీతంగా మానవత్వమే తన అభిమతంగా భావించి ప్రజా సంక్షేమ సుపరిపాలన అందించినటువంటి దివంగత ప్రియతమ ఏపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి భారత దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కానూరి నాగేశ్వరి కోరారు.

పవన్ కల్యాణ్ రాజకీయ బ్రోకర్

- కాంగ్రెస్ నేత తులసిరెడ్డి

రాజధాని వార్తలు,అనంతపురం: జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ రాజకీయ బ్రోకర్ అంటూ కాంగ్రెస్ నేత తులసిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక పార్టీ పెట్టుకుని మరో పార్టీ రూట్ మ్యాప్ కోసం చూడటమేంటని ప్రశ్నించారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీతో కలిసి ఎన్నికలకు వెళ్లడమేమిటని దుయ్యబట్టారు. పవన్ కల్యాణ్ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని తులసిరెడ్డి మండిపడ్డారు.

APSSDC.IN
18004252422

మైనారిటీ ఎమ్మెల్సీ రుహుల్లాను అవమానించిన లోకేష్

రాజధాని వార్తలు, అమరావతి: ఏపీ శాసన మండలిలో మైనారిటీ ఎమ్మెల్సీ రుహుల్లాను నారా లోకేష్ అవమానించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీ రుహుల్లా ప్రమాణాన్ని టీడీపీ అడ్డుకుంది. ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకార ప్రసంగం వినపడకుండా టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు.

మైనారిటీ ఎమ్మెల్సీని ప్రమాణం చేయనివ్వాలని వైఎస్సార్‌సీపీ కోరగా, అయితే ఏంటి.. మైనారిటీ ఎమ్మెల్సీ అని మాకు తెలుసులే అంటూ లోకేష్ వ్యాఖ్యానించారు. మైనారిటీ సభ్యుడిని అవమానించిన లోకేష్‌పై వైఎస్సార్‌సీపీ ఆగ్రహం వ్యక్తం చేసింది

విదేశీ విద్య స్కాలర్షిప్ సాధించడం కోసం-నిరాహార దీక్ష

గుంటూరు :విదేశీ విద్య స్కాలర్షిప్ సాధించడం కోసం విద్యార్థుల తల్లిదండ్రులు గుంటూరు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా చేస్తున్నటువంటి గత 18 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్నటువంటి విద్యార్థులు, వారి భవిష్యత్తును కాపాడాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం

మగ్బుల్ జాన్
విదేశీవిద్య బాధితురాలి తల్లి , హిందూపురం పట్టణం, అనంతపురం జిల్లా.

దళితులకు నేటికి జరగని న్యాయం

రాజధాని వార్తలు, రాయపూడి: రాష్ట్రమంతటా సొంతిల్లుల కోలాహలం, సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రమంతటా పేదల సొంతిట్టి కల నిజం అవుతున్నదని సంబరపడుతుంటే రాజధాని కొరకు భూములిచ్చిన రైతులతో పాటు, సీడ్ యాక్సిస్ రోడ్ కొరకు తమ ఇళ్లను సైతం ఇచ్చిన దళితులకు స్థలమైతే కేటాయించారు. కానీ నేటికీ వాటికి రిజిస్ట్రేషన్లు జరగక తమను పట్టించుకునేవాడు లేక ఎవరికి చెప్పుకోవాలో తేలిక,ఇటు అభివృద్ధి లేక వారి ఇళ్లకు సరైన పట్టాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గత ప్రభుత్వ హయాంలో సీడ్ యాక్సిస్ రోడ్ రాయపూడి దళితవాడ మధ్యలో నుండి వచ్చింది. ఇందులో దళితులు, మైనారిటీలు దాదాపు 80 కుటుంబాలు నివాసం ఏర్పరచుకొని ఉన్నారు.అందుకు నిరాకరించిన దళితులను బుజ్జగించి, భయపెట్టి వారి బీ ఫామ్ గృహాలను కొంత ధర నిర్ణయించి వారిని ఖాళీచేయించి వారి కుటుంబాలను నడిరోడ్ పై నిలబెట్టారు. తరువాత వారికి ప్రభుత్వ పరిహారం ప్రకారం వారికి ఇళ్ల స్థలం కేటాయింపు జరిపారు. వచ్చిన పరిహారంతో అరకొర గా ఇళ్ల నిర్మాణం చేసుకొని, మిగతా నిర్మాణం కొరకు వడ్డీలకు తెచ్చుకొని ఇళ్ల నిర్మాణం జరుపుకుని ఇళ్లలో నివాసం అయితే ఏర్పరచుకున్నారు. కానీ ఇంతవరకు వాటికి రిజిస్ట్రేషన్లు అయితే చేయలేదు. గత ప్రభుత్వ వ్యతిరేకతకు సాక్ష్యంగా ఇదే రాయపూడి లో మండలంలో అత్యధిక మెజారిటీ సాధించిన గ్రామం గా గుర్తింపు తెచ్చినా ఈ ప్రభుత్వ పట్టించుకుంటారని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ కి ఎన్ని సార్లు తమ మోర ఆలకించినా పై స్థాయి వరకు తీసుకెళ్లలేకపోతున్నారని,సీఆర్డీఏ కమిషనర్ కు కూడా తాము వినతిపత్రం ఇచ్చామని అయినా స్పందన కరువయ్యిందని, ఇక నైనా ఇక్కడి పేద దళిత వర్గాలకు న్యాయం చేసి సీఎం జగన్మోహన్ రెడ్డి కల పేదవాడి సొంతింటి కల నెరవేరేవిధంగా అందరితో సమానంగా మాకు సీఆర్డీఏ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

'ఏపీకి రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇవ్వమని కోరాం' - విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టుల అంశానికి సంబంధించి కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసినట్లు ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ఏపీలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టులను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపిన విజయసాయి రెడ్డి.. అరకు రైలుకు విస్టాడోమ్ కోచ్‌ల సంఖ్య పెంచమని కోరినట్లు పేర్కొన్నారు. 'ఏపీకి రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం.

#TheKashmirFiles is a propaganda movie, won't see it, #KashmiriMuslims protected pandits:

-Former #RAW Chief A.S. Dulat

ఎందుకు మోస్తున్నారు?

నిజమైన ప్రశ్న. ప్రైవేటుగా నిర్మించిన ఒక సినిమాను... భారత రాజ్యం తన సర్వ శక్తులనూ ఒడ్డి ప్రచారం చేస్తూ, దాన్ని తన రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యం చేసుకోవడానికి వాడుకున్న సందర్భం ఎవరికైనా గుర్తుందా?

- శ్రీనివాసన్ జైన్, సంపాదకుడు

ఏపీ స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ విసి,యండిగా షేక్ షిరీన్ బేగం

రాజధాని వార్తలు, అమరావతి: ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ విసి , మేనేజింగ్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన షేక్ షిరీన్ బేగం బాధ్యత లు స్వీకరించారు.

ఇటీవల రాజధాని వార్తలు 2022 కేలండర్ ను ఆవిష్కరించిన బాలాజీ డి మంజులే, ఐ.ఎ.ఎస్, అడిషనల్ డైరక్టర్, ఎ.పి.ఎస్.ఐ.ఆర్.డి.పి.ఆర్

రాజధాని వార్తలు

పెగాసెస్ ప్రకంపనలు

రాష్ట్రంలో పెగాసెస్ ప్రకంపనలను సృష్టిస్తోంది. ఇజ్రాయెల్‌కు చెందిన టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ సంస్థ ఎన్ఎస్ఓ గ్రూప్ అభివృద్ధిపరిచిన సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ పేరే పెగాసెస్. ఉగ్రవాదులు, నేరగాళ్ల ఆచూకీకోసం తయారైన సాఫ్ట్‌వేర్ ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని గతప్రభుత్వం (తెలుగుదేశం) ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించిందని నాలుగు రోజుల క్రితం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించడం కలకలం రేపింది. ఇజ్రాయేల్‌కు చెందిన వ్యక్తులు రూ.25 కోట్లకు తనకు కూడా అమ్మడానికి ప్రతిపాదన చేశారని అయితే ప్రతిపక్షాల కదలికలను, ఆనుపానులను తెలుసుకుంటానికి జర్నలిస్టులపై నిఘాను పెట్టడానికి దీనిని ఉపయోగించడం రాజ్యాంగ విరుద్ధం కాబట్టి తాను ఆ కంపెనీకి నో చెప్పినట్లు ఆమె వెల్లడించారు.

స్మార్ట్‌ఫోన్ల నుంచి రహస్యంగా సమాచారం సేకరించేందుకు పెగాసెస్ పనికొస్తుంది. ఈ మాల్‌వేర్ లేదా స్పైవేర్ ఉన్న స్మార్ట్‌ఫోన్ల మైక్రోఫోన్, కెమెరా నియంత్రణ ఇతరుల చేతుల్లోకి వెళ్లిపోతుంది. కావాలనుకుంటే ఇ-మెయిల్లు, లొకేషన్ డేటాను కూడా సంపాదించొచ్చు. ఎన్‌క్రిప్టెడ్ (రహస్యమైన సంకేత భాషలోకి మార్చేసిన) ఆడియో ఫైళ్లను, మెసేజీలను (వాట్సాప్ లాంటివి) కూడా పెగసస్ ద్వారా వినడానికి, చదడానికి యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్ తయారుచేసే కాస్పర్‌స్కై నివేదిక చెబుతోంది.

2010లో ఏర్పాటైన ఎన్ఎస్ఓ గ్రూపు తెలిపిన మేరకు ఈ పెగసస్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలకు మాత్రమే విక్రయించారు. ఉగ్రవాదం, నేరాల నిరోధమే లక్ష్యంగా తాము ఈ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశామని ఆ సంస్థ చెబుతోంది. 2017లో దుబాయ్ మానవహక్కుల కార్యకర్త అహ్మద్ మన్సూర్ తొలిసారి ఈ పెగసస్ సాఫ్ట్‌వేర్‌ను గుర్తించారు. అప్పట్లో ఆయన స్మార్ట్‌ఫోన్ కూడా ఈ మాల్‌వేర్ బారినపడటంతో ఈ విషయం బయటకొచ్చింది. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఎస్ఎంఎస్‌లు వస్తుండటంతో అతడు తన ఫోన్‌ను సైబర్ సెక్యూరిటీ సంస్థ సిటిజన్ ల్యాబ్‌లో చెక్ చేయించాడు. 2016 నుంచే ఆండ్రాయిడ్‌తో పాటు ఐఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్‌లతో కూడిన స్మార్ట్‌ఫోన్లలో పనిచేస్తున్నట్లు గుర్తించారు.

స్మార్ట్‌ఫోన్లలో పెగసస్ సాఫ్ట్‌వేర్ చేరినా దాన్ని గుర్తించడం చాలా కష్టం అంటున్నారు సైబర్ నిపుణులు. వాట్సాప్ కాల్ ద్వారా కూడా ఈ ప్రోగ్రామ్ మన ఫోన్‌లోకి చొరపడొచ్చని పేర్కొంటున్నారు. వాట్సాప్ కాల్‌ను మీరు కట్ చేసేసినా సరే.. ఈ సాఫ్ట్‌వేర్ మన ఫోన్లోకి చేరుతుంది. ఇ-మెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా కూడా ఇతరుల ఫోన్లలోకి పంపొచ్చు. సైబర్ సెక్యూరిటీ నిపుణులు కూడా గుర్తించకుండా ఉండేందుకు తనను తాను చెరిపేసుకోగల (ఎరేజ్) సౌకర్యం కూడా దీంట్లో ఉంది. లొకేషన్ డేటా, స్క్రీన్‌షాట్లు తీయడం, టైపింగ్ తాలూకు ఫీడ్‌బ్యాక్ లాగ్స్‌ను సేకరించడం పెగసస్‌కు ఉన్న అదనపు సామర్థ్యాలు. మన కాంటాక్ట్‌ల వివరాలు, బ్రౌజింగ్ హిస్టరీ, మైక్రోఫోన్ రికార్డింగ్స్‌తోపాటు బ్యాంక్, క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాలను కూడా హ్యాకర్‌కి చేరవేస్తుంది.

ఇతర అప్లికేషన్ల మాదిరిగా అన్ ఇన్‌స్టాల్ చేసిన తర్వాత కూడా స్మార్ట్‌ఫోన్‌లో అవశేషాలు వదిలిపెట్టదు. కొంతకాలం కింద వాట్సాప్ సంస్థ ఈ పెగసస్ విషయంలో ఎన్ఎస్ఓ గ్రూపుపై కోర్టులో దావా వేసింది. ఈ క్రమంలోనే ఫేస్‌బుక్‌కు చెందిన మెసేజింగ్ ప్లాట్‌ఫార్మ్ వద్ద పెగసస్ బాధితుల జాబితా ఉన్నట్లు స్పష్టమైంది. స్మార్ట్‌ఫోన్‌లో పెగసస్ ఉన్నట్లు తెలిస్తే ఆ ఫోన్‌ను వదిలించుకోవడం మినహా వేరే మార్గం లేదని సైబర్ సెక్యూరిటీ నిపుణులు చెబుతున్నారు.

రాష్ట్రంలో ఈ విశయంపై తీవ్ర వాదోపవాదాలు జరగడానికి కారణం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షనాయకుడిగా పాదయాత్ర చేపట్టి సాయంత్రం తాడేపల్లిలో తాను నిర్మించుకున్న ఇంటినుంచి ఎవరితో ఏం మాట్లాడినా అధికార పక్షానికి తెలిసిపోతూ ఉండటంతో ప్రతి రోజు తప్పనిసరిగా హైదరాబాద్ చేరుకునేవారు. దీంతో అప్పటి అధికార పార్టీ పెగాసెస్‌ను వాడిందని ప్రస్తుత అధికారపార్టీ బలంగా నమ్ముతోంది. ఒకవేళ అదే నిజమైతే రాష్ట్రంలోని ఎంతమంది జర్నలిస్టులు, న్యాయమూర్తులు, మేధావివర్గాలపై పెగాసెస్ ప్రయోగించారన్నది తెలుసుకోవడాని సమగ్ర దర్యాప్తు జరిపించాలి.

రోటరీ క్లబ్ వొకేషనల్ మంత్ ముగింపు వేడుకలు

రాజధాని వార్తలు, విజయనగరం: రోటరీ క్లబ్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా సేవా దృక్పదంతో చేస్తున్న సేవలు అభినందనీయమని, దీనిని మరింత విస్తృత పరచి ప్రజలకు మరింత చేరువగా వుండాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి గౌ.జస్టిస్ సి హెచ్ మానవేంద్ర నాథ్ రాయ్ పిలుపు నిచ్చారు. విజయనగరం జిల్లా రోటరీ క్లబ్ వొకేషనల్ మంత్ ఎక్సెన్స్ విశిష్ట అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం స్థానిక ఎస్.వి.యన్ లేక్ పాలస్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొని రోటరీ వొకేషనల్ మంత్ విశిష్ఠ పురస్కారాన్ని హై కోర్టు న్యాయమూర్తి గౌ.జస్టిస్ సి.హెచ్. మానవేంద్ర నాథ్ రాయ్ అందుకున్నారు.

రోటరీ క్లబ్ నెల రోజులపాటు నిర్వహించిన వొకేషనల్ మంత్ ముగింపు వేడుకల్లో భాగంగా అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ మాట్లాడుతూ సర్విస్ ఆర్గనైజేషన్ ఎంతో అభిమానం, ప్రేమ, ఆప్యాయతతో సేవలను అందిస్తున్నారని, ప్రతీ ఒక్కరికి అభినందిస్తున్నానన్నారు. న్యాయవాద వృత్తి అనేది నోబుల్ ప్రొఫెషన్ వంటిదని, మెడికల్, లీగల్, క్లెర్జిమన్ వృత్తులు ముఖ్యమైనవని, బాధలలో, కష్టాలలో వున్నవారు వారి బాధల నివృత్తికోసం వారి వద్దకు వెళతారని, వారికి సరైన సేవలు అందించి బాధల నుండి విముక్తి కలిగించాలన్నారు. రొటేరియన్లు కూడా నోబుల్ వృత్తిలో భాగమని భావిస్తున్నానన్నారు.

ఉత్తరాంధ్ర జిల్లాలు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం వ్యవసాయ ఆధారిత ప్రాంతాలని, ఇక్కడ నుండే ఎక్కువ 70 శాతం మంది జ్యూడిషియరీ, న్యాయవాదులు, ఉన్నతస్థానాలలో వున్నారన్నారు. జిల్లాలో పార్వతీపురం వెనుకబడిన ప్రాంతమని, అధిక సంఖ్యలో గిరిజనులు వున్నారని, గిరిజన ప్రాంత అభివృద్ధికి రోటేరియన్లు సేవలు అందించాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు వచ్చినప్పటికి మన దేశం ఇంకా అభివృద్ధి దశలోనే వున్నదని, సరైన అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత కొనసాగుతూనే వున్నదని, దేశంలో వున్న రుగ్మతలను నిర్మూలించడానికి ఇటు వంటి మంచి ఆర్గనైజేషన్లు ముందుకు వచ్చి సేవలను పెంచాలన్నారు. పిల్లల యాచక వృత్తి (ఛైల్డ్ బెగ్గింగ్) నియంత్రించడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పోలీస్, జ్యూడీషియరీలతో కమిటీగా ఏర్పడి పూర్తిసాయిలో నివారించి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలన్నారు.

ప్రభుత్వ, ప్రవేట్ ఆర్గనైజేషన్ లలో విలువలను పాటిస్తూ సేవలు అందిస్తున్న ఉద్యోగులను గుర్తించి అవార్డులను అందించడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఈ సంవత్సరం నేను అవార్డు పురస్కారం అందుకుంటున్నందుకు చాలా గర్వంగా వున్నదని, మరింత బాధ్యతను, పట్టుదలను పెంచిందని, సమాజంలో అన్నిరంగాలలో నిస్వార్థమైన న్యాయ వ్యవస్థ విలువలను పెంచుతానని తెలియజేసున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటేరియన్ ఎం.రామారావు పాల్గొని రోటరీ సంస్థ వివిధ రంగాల్లో చేస్తున్న సేవలపై వివరించారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి గౌ. జస్టిస్ సి హెచ్ మానవేంద్ర నాథ్ రాయ్ ను రోటరీ సెంట్రల్ క్లబ్ సభ్యులు గజమాలతో సత్కరించి, ఘన సన్మానం గావించి, రోటరీ వొకేషనల్ మంత్ విశిష్ఠ పురస్కారాన్ని అందించారు. అనంతరం విజయనగరం బార్ అసోసియేషన్ మరియు జ్యూడిషియరి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఘన సన్మానం చేశారు. జిల్లాలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్సెన్సు అవార్డులను అందించారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన జడ్జిలు, న్యాయవాదులు, రొటేరియన్లు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ కిషోర్ కుమార్ జైన్, జిల్లా ప్రెసిడెంట్ వి.ఎస్.కిరణ్ కుమార్, ఇతర సభ్యులు చందు బత్తుల, జగదీష్, నాగేశ్వర రావు, శివకుమార్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎండోమెంట్స్ సవరణ బిల్లు ఆమోదం

రాజధాని వార్తలు, అమరావతి: రాష్ట్ర శాసనసభ సోమవారం మూడు బిల్లులను ఆమోదించింది: ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మతపరమైన సంస్థలు మరియు ఎండోమెంట్స్ (సవరణ) బిల్లు, 2022బీ ఆంధ్రప్రదేశ్ (భారతదేశంలో తయారు చేసిన విదేశీ మద్యం, విదేశీ మద్యంలో వాణిజ్య నియంత్రణ) (సవరణ) బిల్లు, 2022బీ మరియు %ూూ% ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు (స్థాపన మరియు నియంత్రణ) (సవరణ) బిల్లు, 2022.

పరిపాలనా సౌలభ్యం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి), తిరుమల దేవస్థానానికి ప్రత్యేక ఆహ్వానితులను నియమించాలని దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ దేవాదాయ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు.

తరువాత, IMFL,విదేశీ మద్యంపై బిల్లును సమర్పించిన ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ మంత్రి కె నారాయణ స్వామి దశలవారీగా నిషేధానికి రాష్ట్రం తీసుకున్న చర్యల వివరాలను సమర్పించారు. ప్రభుత్వంపై ప్రతిపక్ష టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

AP ప్రైవేట్ విశ్వవిద్యాలయాల (స్థాపన మరియు నియంత్రణ) (సవరణ) బిల్లు, 2022ను పరిశీలనకు తరలించిన అనంతరం విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ విద్యను కార్పొరేటీకరణ, వాణిజ్యీకరణ అనే ఏకైక ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం 2016లో చట్టాన్ని తీసుకొచ్చి అనేక రాయితీలు కల్పించిందన్నారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు.

నాణ్యమైన ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే అజెండాతో ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ యూనివర్సిటీల్లోని పేదలకు మెడికల్ కాలేజీల్లో 50%, ఇంజినీరింగ్ కాలేజీల్లో 35% సీట్లు కేటాయించాలని నిర్ణయించింది. మూజువాణి ఓటుతో మూడు బిల్లులు ఆమోదం పొందాయి.

సాయం చేస్తా .. ఉక్రెయిన్ వైద్యవిద్యార్థులకు జగన్ భరోసా

రాజధాని వార్తలు, అమరావతి: : ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకొని క్షేమంగా తిరిగొచ్చిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సీఎం జగన్‌ను కలిశారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయానికి వచ్చిన విద్యార్థులు.. తమను సురక్షితంగా తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. దేశం మొత్తంమీద ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నిరకాలుగా చర్యలు తీసుకుందన్నారు. ఉక్రెయిన్ సమీప దేశాలకు చేరుకున్న దగ్గరనుంచి ఆహారం, వసతి విషయాల్లో బాగా చూసుకున్నారని విద్యార్థులు చెప్పారు. దీంతోపాటు దేశంలో అడుగుపెట్టిన దగ్గరనుంచి కూడా స్వస్థలాలకు చేరేంత వరకూ ఫ్లైట్ టిక్కెట్లు, వసతి సదుపాయాలను ఏర్పాటు చేశారని విద్యార్థులు సీఎంతో అన్నారు. యుద్ధ పరిస్థితులతో ఉక్రెయిన్ నుంచి వచ్చిన రాష్ట్ర విద్యార్థులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమున్నా.. వారికి వెంటనే సహాయం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి చెందిన మీరంతా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీ బాగోగులు చూసుకోవడం మా బాధ్యతని, విద్యార్థులను సురక్షితంగా తీసుకురావడంలో సమర్థవంతంగా వ్యవహరించిన అధికారులను సీఎం అభినందించారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యకు తగిన పరిష్కారం లభించేలా మార్గాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖరాయాలని నిర్ణయించారు. అనంతరం విద్యార్థుల చదువులు గురించి ఆరా తీసిన సీఎం.. వారు కోర్సులను ఎంతవరకు పూర్తిచేశారో తెలుసుకున్నారు. అలాగే వారి చదువులు కొనసాగించేందుకు ప్రత్యామ్నాయాలపై చర్చించారు. ఈ విషయంలో ప్రభుత్వం పరంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

మద్యం మాఫియా ను పెంచి పోషిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి

- **కల్తీసారా మరణాలను, సహజ మరణాలు గా ముఖ్యమంత్రి ప్రస్తావించటం సిగ్గుచేటు**
- **జే బ్రాండ్ మద్యంతో పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న జగన్ రెడ్డి**

రాజధాని వార్తలు, అమరావతి: రాష్ట్రంలో సారాను అరికట్టాలి, జే బ్రాండ్ మద్యాన్ని ఎత్తివేయాలి, కల్తీ సారా తాగి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 25లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి - మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ నాయకుల డిమాండ్

ఏపీలో జె-బ్రాండ్ల మద్యంతో మహిళల తాళిబొట్లకు ప్రమాదం వచ్చి పడిందని... ఆ జె-బ్రాండ్ల పీడ విరగడ అవ్వాలంటే జగన్ రెడ్డి రాజీనామా చేయాలంటూ మంగళగిరి పట్టణంలో, పట్టణ మరియు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం డాక్టర్ ఎం ఎస్ ఎస్ భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కి మద్యాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ...వైసీపీ ప్రభుత్వం జే బ్రాండ్ మద్యం, కల్తీ సారా విచ్చలవిడిగా తయారు చేస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతోంది

మద్యం మాఫియా ను పెంచి పోషిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.జగన్మోహన్‌రెడ్డి తీరుతో రాష్ట్రంలో లో ఎంతోమంది మహిళల తాళిబొట్లు తెగి పడ్తున్నాయి. అసలు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఉన్నాడా లేదా అన్నట్లు పరిపాలన సాగుతోంది

గౌరవ శాసన సభలో సాక్షాత్తూ ముఖ్యమంత్రే కల్తీసారా మరణాలను సహజ మరణాలు చెప్పటం సిగ్గుచేటు. జంగారెడ్డి గూడెం లో కల్తీ సారా మరణాలతో ఎంతో మంది చిన్నారులు తండ్రిలను కోల్పోయారు. ప్రతిపక్ష నాయకుడు వెళ్లేవరకు కూడా కల్తీసారా మరణాలను ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేకపోవటం దురదృష్టకరం.

హిజాబ్ వివాదం-మార్క్సిస్టు, అంబేడ్కరిస్టుల అవగాహన

పార్లమెంటరీ ఎన్నికలంటే ఏదో ఒక వంకతో ఓటర్లను సమీకరించాలి. తమ వైఫల్యాలను గుర్తు చేయకుండా, తమ తప్పుల్ని ఎత్తి చూపకుండ, తమ అబద్ధాలను ఎద్దేవ చేయకుండ ప్రజలు మళ్ళీమళ్ళీ తమనే ఎన్నుకోవాలంటే ఎన్నికలకు ముందు దేశం బయటో లోపలో ఒక యుద్ధం జరగాల్సిందేనని ఏలినవారు నమ్ముతున్నారు. జన సమీకరణకు మతోన్మాదాన్ని మించిన ఆయుధం లేదని బెనితో ముస్సోలినీ, ఆడాల్ఫ్ హిట్లర్ ప్రపంచానికి చాటి చెప్పారు. దానితో కార్పొరేట్లకు మరిన్ని మేళ్ళు చేసే అవకాశం పాలకులకు వస్తుంది. ఇతర సమూహాల మీద సాంస్కృతిక దౌర్జన్యాలను సాగించే అవకాశం అల్లరి మూకలకు వస్తుంది.

తలకు హెల్మెట్ పెట్టుకోకపోయినా, నోటికి ముక్కుకు గుడ్డ కట్టుకోకపోయినా పోలీసులు కేసులు రాస్తారు. తలకు గుడ్డకట్టుకుంటే సివిల్ పోలీసులుగా చెలామణి అవుతున్న అల్లరి మూకలు దాడులు చేస్తారు. మనం ఏం తినాలో, ఏం తొడగాలో, ఎలా పడుకోవాలో అన్నీ వాళ్ళే నిర్ణయిస్తారు. బట్టలే తొడక్కపోతే అనాగరికంబీ సగం బట్టలు వేసుకుంటే కవ్వింపుబీ బట్టలు తీసేస్తే అరాచకం, నిండా బట్టలు కప్పుకుంటే ఛాందసం.

ఉత్తరప్రదేశ్ ఎన్నికలకు ముందు కర్ణాటకలో హిజాబ్ వివాదం మొదలయింది. హిజాబ్ అంటే తలగుడ్డ. నిజానికి అనేక ఉత్తరాది, పశ్చిమాది రాష్ట్రాల్లో స్త్రీలు తలగుడ్డ వాడుతారు. దక్షణాది రాష్ట్రాల్లో కూడ మహిళా కూలీలు తలగుడ్డలు వాడుతారు. దీనికి అనేక ప్రాంతాల్లో అనేక పేర్లున్నాయి. ముస్లింలు హిజాబ్ అంటారు.

హిజాబ్ వివాదం మొదలయ్యాక చాలామంది చాలా వ్యాసాలు రాశారు. సోషల్ మీడియాలో చాలా పెద్ద ఎత్తున పోస్ట్స్, కామెంట్స్, ట్రోల్స్ వగరాలు ఉధృతంగా సాగుతున్నాయి. వీటన్నింటిలో, తెలుగులో ఇద్దరు ఆలోచనాపరులు రాసిన రెండు వ్యాసాలు నాకు బాగా నచ్చాయి. వీళ్ళిద్దరూ వ్యక్తిగతంగానూ నాకు చాలా సన్నిహితులు. వీరిలో మొదటివారు భార్గవ గడియారం. వీరు 'న్యూ సోషలిస్టిక్ ఇనీషియేటివ్' సమూహంలో సభ్యుడు. ఒక్క మాటలో చెప్పాలంటే మార్క్సిస్టు. రెండవ వారైన జిలుకర శ్రీనివాస్ ద్రవిడ బహుజన సమితి నాయకులు. మరో మాటల్లో చెప్పాలంటే అంబేడ్కరిస్టు.

సామాజికవర్గాల పరంగా భార్గవ గడియారం యజమాని కులానికి చెందినవారు జిలుకర శ్రీనివాస్ శ్రామిక కులానికి చెందినవారు. హిజాబ్ వివాదం మీద సిద్ధాంతాల పరంగా, సామాజికవర్గాల పరంగా భిన్నమైన అస్తిత్వాలు కలిగిన ఇద్దరు ఆలోచనాపరుల ప్రతిస్పందన ఈ రెండు వ్యాసాలు. నడుస్తున్న వివాదాన్ని లోతుగా సమగ్రంగా అర్థం చేసుకోవడానికి భార్గవ గడియారం, జిలుకర శ్రీనివాస్ ల వ్యాసాలు తోడ్పడతాయి.

1. మతసామరస్య రాజ్యాంగ వ్యతిరేకులకు

మన దేశంలోఒక భూభాగాన్ని ఇచ్చేస్తే మంచిది! డా. జిలుకర శ్రీనివాస్, ద్రవిడ బహుజన సమితి.

నాగసాధువులు కుంభమేళకు దిగంబరంగా వస్తారు. మీ లింగాలను మాకు చూపిస్తారా? అని ఎవరూ గాయ పడలేదు. పైగా వాళ్ల లింగాలకు భక్తులు పూజలు చేస్తారు. ఆ పనిని ఎవరూ వ్యతిరేకించలేదు. నాగసాధువులకు వస్త్రధారణ వుండాలని ఎవరూ ఉద్యమం చేయలే.

జైన మతంలో దిగంబరులు, శ్వేతాంబరులు అనే శాఖలు వున్నాయి. దిగంబరులు నగ్నదేహంతో సంచరిస్తారు. ప్రవచనం చేస్తారు. వారి లింగాలకు జైన స్త్రీలు పూజలు చేస్తారు. అది తప్పని, మీరు బట్టలు ధరించాలని ఏ సంస్థా ఉద్యమించలేదు. అది వారి సంప్రదాయం అని గౌరవించాము.

బౌద్ధులు కాషాయాంబరం ధరిస్తారు. బౌద్ధ సన్యాసులు ధరించే చీవరాలు కొద్దిగా నిండుగానే వుంటాయి కానీ అవి కూడా స్త్రీల వస్త్రధారణను స్ఫురిస్తాయి.

చినజీయరు, పరిపూర్ణానంద ఇద్దరూ ఆడవాళ్ల మాదిరి చీరలు చుట్టుకుంటారు. మాటిమాటికి పైటను సర్దుకుంటారు. ఏకంగా రామానుజుల వారి విగ్రహాన్ని చూడ్డానికి వాచ్చిన దేశ ప్రధానికి పసుపు రంగు చీర కట్టించి దర్శనం చేయించారు చిన జీయర్. అది వారి సంప్రదాయం అని అంతా గౌరవించాము. ఆ చీర ధరించడానికి అన్ని అర్హతలు వారికి వున్నాయని అంగీకరించాము.

గర్భగుడిలోనే కాదు, కల్యాణ మండపంలో కూడా పూజారి పెళ్లి కూతురి ముందు అర్ధనగ్నంగా కూచొని వివాహం జరిపిస్తాడు. అది సంప్రదాయం అని వధూవరుల తల్లిదండ్రులు ఆయన్ని అమితంగా గౌరవిస్తారు. అనాచారం అని ఎవరూ అనుకోరు.

రాజస్థాన్ మార్వాడీ స్త్రీలు ముఖం కనిపించకుండా ముసుగు ధరిస్తారు. రాజస్తాన్ గాయని భన్వరీదేవికి ప్రపంచ స్థాయి గుర్తింపు ఉంది. అమె ముసుగుతోటే పాటలు పాడుతుంది. ఆమెతో కలిసి పాప్ పాడిన కౌర్ పూర్తిగా షాట్స్, స్లీవ్ లెస్ టాప్ వేసుకొని పాడింది. ఆ వీడియో సాంగ్ ను కోట్లాది మంది చూశారు.

విశ్వనాథ సత్యనారాయణ రాసిన ఏకవీర నవలలో హీరోయిన్ ముసుగులేకుండా మగాళ్ల ముందు ధర్మప్రశస్తి గురించి వాదించి, ముసుగు వేసుకోనందుకు పశ్చాత్తాపంతో అగ్నిప్రవేశం చేసి ఆత్మహత్య చేసుకుంటుంది. అది సనాతన ధర్మ గొప్ప తనమని పండితులు గర్వించారు.

ఒంటికి సూర్యరశ్మి తాకితేనే ఏ అనారోగ్యం రాదని గ్రహించిన పాశ్చాత్యులు బీచులలో దిగంబరంగా తిరుగుతారు. అది ఆధునికత దుష్ప్రభావం అనుకుంటారు. ఆర్నెళ్లు గడ్డగట్టే చలికాలంలో యూరపు, అమెరికాలో దళసరి వస్త్రాలు, గొడ్డుచర్మాలతో తయారు చేసిన బట్టలు వేసుకుంటారు.

ఎడారి వేడితాపానికి తాళలేక సౌదీ అరేబియా దేశంలో మగాళ్లు నిండైన దవళ వస్త్రాలు, నెత్తిమీద టర్బన్ ధరిస్తారు. ఆడవాళ్ళ గురించి చెప్పక్కర్లేదు.

సిక్కు మగాళ్లు తలపాగా ధరిస్తారు. సిక్కు ఆడవాళ్లు నెత్తిమీద ముసుగు వేసుకుంటారు. అది వారి సంప్రదాయం.

సిక్కోలు (శ్రీకాకుళం) స్త్రీలు రవికెలు వేసుకోరు. చీరెపైటను ఎదమీద నిండుగా కప్పుకుంటారు. దాన్ని ఎవరూ తప్పుపట్టడం లేదు.

కేరళలో నంబూద్రి బ్రాహ్మణులు ట్రావెంకోర్ రాజుల సహకారంతో స్త్రీలు రవికె ధరించడాన్ని నిషేధించడమే కాదు, వాళ్ల రొమ్ముల మీద పన్నులు వేశారు. అమ్మ నంగేళి ఆ రెండు వక్షోజాలను కోసి పన్ను వసూలు చేయడానికి వచ్చిన వాళ్ల చేతిలో పెట్టి కన్నుమూసింది. ఆ దెబ్బతో నాడార్ జాతి సాయుధ పోరు చేసి ఆ దుర్మార్గానికి చరమగీతం పాడింది. అయినా ఇప్పటికీ కేరళ స్త్రీలలో సంప్రదాయవాదులు పైటను వేసుకోరు.

నేను ముప్పై యేళ్ల కింద చత్తీస్‌గఢ్ అడవులలో పర్యటించినప్పుడు కోయ, గుత్తికోయ స్త్రీలను మొలకు చిన్న గుడ్డతో, పురుషులను కూడా అలాగే చూశాను. ఇప్పుడు మావోయిస్టుల వల్ల వాళ్లు నిండుగా బట్టలు వేసుకుంటున్నారు.

ఆఫ్రికా దేశాలలో బట్టలు వేసుకోవడం తెలియని జాతులు చాలా వున్నాయి. ఆడవాళ్లు పైభాగాన్ని అనాఛాదితంగా వుంచుకొని సామూహికంగా నర్తించే వీడియోలు ఎన్నో చూశాము. ఆదిమ తెగల సంప్రదాయాలు ఆధునిక కాలంలో కూడా కొనసాగుతున్నాయి.

కాబట్టి బహుళ సంస్కృతుల బహుళవస్త్రధారణ సంస్కృతులను గుర్తించే ఒక పరంపర వేల యేళ్లుగా కొనసాగుతుంది. రాజకీయ ప్రయోజనాల కోసం, ఒక రాష్ట్రంలో ఎన్నికలలో గెలుపు కోసం హిజాబ్ మీదనో నఖాబ్ మీదనో వివాదం రేపి లబ్ధి పొందాలని చూసే పద్ధతి సమాజానికి మేలు చేయదు. దేశ నిర్మాణం మతాల వారి విభజన వల్ల జరగదు. ఆర్ఎస్ఎస్ వాదనలు, బిజెపి వాదనలు దేశాన్ని అనేక ముక్కలుగా చేసి, అరాచకం ప్రబలడానికి దోహదం చేస్తుంది. హిందూ ఇండియా, ముస్లిం ఇండియా, దళిత్ ఇండియా, బిసి ఇండియా, ట్రైబల్ ఇండియా, వుమెన్ ఇండియా, క్రిస్టియన్ ఇండియా అని విడగొట్టాలని ఆ పార్టీ లక్ష్యం లా వుంది.

నాకేమనిపిస్తుంది అంటే, రాజ్యాంగ వ్యతిరేకులకు, సనాతనవాదులకు ఒక ప్రత్యేక భూభాగాన్ని ఒక దేశంగా ఇచ్చేస్తే బిజెపి శాంతించేలా వుంది. నిత్యానంద కైలాసాన్ని ఏర్పాటు చేసుకున్నట్టు ఆర్ఎస్ఎస్ కు ఒక దేశాన్ని ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందేమో ఆలోచించండి.

హిజాబ్ అల్లర్లు -కారణాలు, భార్గవ జి.

హిందువులూ ముస్లింలూ శతాబ్దాలుగా పరస్పర మైత్రితో సహకారంతో కలిసి బతుకుతున్న నగరాలనూ ,ప్రాంతాలనూ జాగ్రత్తగా టార్గెట్ చేసుకుని అక్కడి హిందువుల్లో ముస్లింలపై ద్వేషం నింపే పనిని RSS గత కొన్ని దశాబ్దాలుగా చేస్తూవచ్చింది. మతకలహాలనూ ,హత్యాకాండనూ ఆర్గనైజ్ చేస్తూ సామాజిక సమరసతను ఒక పద్ధతి ప్రకారం నాశనం చేస్తూ తన రాజకీయాలను నిర్మించుకుంటూ వచ్చింది.

దక్షిణాదిలో RSS అలా టార్గెట్ చేసిన ఒక ముఖ్య ప్రాంతం ఉడుపి ,మంగళూరు ప్రాంతం. దీన్నే తుళు నాడు అని కూడా పిలుస్తారు.

ఈ ప్రాంతంలోకి ఇస్లాం మతం అరబ్ వ్యాపారుల ద్వారా 7 వ శతాబ్దంలో అడుగు పెట్టింది. అంటే అరబ్ ద్వీపకల్పం బయట ఇస్లాం పరిచయమైన తొలి ప్రాంతాలలో ఇది ఒకటి. తుళునాడుకు చెందిన ఒక స్థానిక సముద్ర వ్యాపార తెగ ఇస్లాం స్వీకరించింది. బియారీ ముస్లింలు అని వీరికి పేరు. ఈ తెగ ముస్లింలు సమర్థులైన వ్య

స్థలం కొనుగోలుకు రుణం-ఇల్లు కట్టుకునే వారికి ప్లాట్ రుణాలు

- కొనుగోలు చేసిన ప్లాట్‌లో ఇల్లు కట్టాలి
- ఇందుకు 3 ఏళ్ల వరకు వ్యవధి
- గృహ రుణాల మాదిరే తక్కువ వడ్డీ రేటు
- ఇల్లు కట్టకపోతే అదనపు వడ్డీ

రాజధాని వార్తలు, డెస్క్: ఆకర్షణీయమైన ధరకు ప్లాట్ (స్థలం) విక్రయానికి ఉందని తెలిసినప్పుడు.. అందుబాటులో డబ్బు ఉండకపోవచ్చు. అటువంటి అవకాశం మళ్లీ రాదనుకుంటే, కొనుగోలుకు అప్పు తీసుకోవడం ఒక్కటే మార్గం. తెలిసిన వారి దగ్గర బదులు తీసుకుంటే వడ్డీ భారం ఎక్కువే ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో బ్యాంకులను ఆశ్రయించాలా? లేక బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) తలుపు తట్టాలా? అసలు స్థలం కొనుగోలుకు రుణం లభిస్తుందా? ఎన్నో సందేహాలు వస్తాయి. ప్లాట్ కొనుగోలు చేసి ఇల్లు కడదామనుకునే వారు.. పెట్టుబడి కోణంలోనూ ప్లాట్‌ను కొనుగోలు చేసేవారూ ఉన్నారు. వీరి కల సాకారం కోసం అందుబాటులో ఉన్న మార్గాలేమిటో తెలియజేసే కథనమే ఇది.

బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ప్లాట్ కొనుగోలుకు రుణాలను (ప్లాట్ లోన్స్) ఆఫర్ చేస్తున్నాయి. కానీ, ఆ ప్లాట్ ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేస్తున్నదై ఉండాలి. పెట్టుబడి కోణంలో ప్లాట్ కోసం రుణం తీసుకోవాలంటే వేరే మార్గాలను వెతుక్కోవాల్సిందే. ఇంటి కొనుగోలు కోసమే ప్లాట్‌ను సమకూర్చుకునే వారికి రుణం సులభంగానే లభిస్తుంది.

నివాస యోగ్యమైన ప్లాట్‌ను రుణంపై కొనుగోలు చేసుకుంటే.. ఆ తర్వాత రుణ ఒప్పందం మేరకు 1-3 ఏళ్లలోపు ఇంటిని నిర్మించాల్సి ఉంటుంది. వీటినే ప్లాట్ లోన్స్‌గా చెబుతారు. రుణం తీసుకుని నివాస యోగ్యమైన ప్లాట్‌పై ఇన్వెస్ట్ చేసి, ఆ తర్వాత ఇల్లు కట్టలేదనుకోండి. కావాలని ఇల్లు కట్టకుండా వదిలేసే వారు ఉంటారు. పలు రకాల కారణాల వల్ల ఇల్లు కట్టడానికి వీలు పడని పరిస్థితులూ ఉండొచ్చు. నిజానికి ప్లాట్ లోన్ తక్కువ వడ్డీ రేటుపై లభిస్తుంది. ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేస్తుండడమే ఇందుకు కారణం. రుణ ఒప్పందంలో పేర్కొన్న కాల వ్యవధిలోపు ఇంటిని నిర్మించి, పూర్తయినట్టు సర్టిఫికెట్ బ్యాంకుకు సమర్పించకపోతే.. అప్పుడు ఆ రుణం సాధారణ రుణంగా మారుతుంది.

బ్యాంకులు అదనపు వడ్డీరేటును వసూలు చేస్తాయి. ఒప్పందం చేసుకున్న నాటి నుంచి రుణంపై 2-3 శాతం లేదా అంతకంటే ఎక్కువ వడ్డీ రేటును అమలు చేసే స్వేచ్ఛ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలకు ఉంటుంది. దీనివల్ల అదనపు వడ్డీ భారం పడుతుందని అర్థం చేసుకోవాలి. ఒప్పందంలో పేర్కొన్న కాలవ్యవధి ముగిసిన తర్వాత కూడా రుణ గ్రహీత బ్యాంకులను సంప్రదించని పరిస్థితుల్లో.. బ్యాంకులే కస్టమర్లకు సందేశం పంపిస్తాయి. అప్పటికీ స్పందించకపోతే అప్పుడు సాధారణ రుణంగా వర్గీకరించి ఆ మేరకు చర్యలు తీసుకుంటాయి. అదనపు వడ్డీ భారాన్ని భరించేందుకు సిద్ధంగా ఉంటేనే ప్లాట్‌లో ఇంటిని నిర్మించకుండా ఉండొచ్చన్నది దృష్టిలో పెట్టుకోవాలి.

ప్లాట్ లోన్ అర్హతలు

18-70 ఏళ్ల వారు ప్లాట్ లోన్‌కు అర్హులు. సిబిల్ స్కోరు కనీసం 650కు పైన ఉండాలి. గరిష్టంగా 15 ఏళ్ల కాల వ్యవధిలో చెల్లించే విధంగా ప్లాట్ లోన్ మంజూరవుతుంది. రుణం ఇచ్చే ముందు.. ఆ ప్లాట్ కొనుగోలు ప్రదేశం, ఎందుకోసం కొనుగోలు చేస్తున్నారు, తిరిగి చెల్లించే సామర్థ్యం, గత రుణాల చెల్లింపుల చరిత్ర ఇలా ఎన్నో అంశాలను బ్యాంకులు చూస్తాయి.

లోన్ టు వ్యాల్యూ

లోన్ టు వ్యాల్యూ అన్నది ప్రాపర్టీ విలువలో లభించే రుణంగా అర్థం చేసుకోవాలి. ఇంటి నిర్మాణానికి అయ్యే వ్యయంలో గరిష్టంగా 85-90 శాతం వరకు రుణాన్ని (లోన్ టు వ్యాల్యూ/ఎల్‌టీవీ) బ్యాంకులు మంజూరు చేస్తుంటాయి. అదే ప్లాట్ కోసం అయితే ఎల్‌టీవీ 60-70 శాతం మధ్యే ఉంటుంది. మిగిలిన మొత్తాన్ని కొనుగోలుదారులు స్వయంగా సమకూర్చుకోవాలి. సేల్‌డీడ్‌లో పేర్కొన్న విలువను ప్లాట్ విలువగా బ్యాంకులు పరిగణిస్తాయి. కొన్ని ప్రైవేటు బ్యాంకులు మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని రుణం ఇవ్వడానికి అంగీకరిస్తున్నాయి. రుణం తీసుకునే ముందు విచారిస్తే ఈ విషయంపై స్పష్టత లభిస్తుంది. పైగా కొన్ని బ్యాంకులు సేల్‌డీడ్ వ్యాల్యూ లేదా మార్కెట్ వ్యాల్యూలో రుణాన్ని 60 శాతానికే పరిమితం చేస్తున్నాయి.

సమాచార లోపం

కొన్ని సందర్భాల్లో మధ్యవర్తులు తప్పుదోవ పట్టించే సమాచారం ఇవ్వొచ్చు. ప్లాట్ రుణం తీసుకుని, అందులో ఇల్లు కట్టకపోయినా ఫర్వాలేదు? అన్న మాట వినిపిస్తే అది నిజం కాదని గుర్తించాలి. వారు తమ స్వప్రయోజనాల కోసమే అలా చెబుతున్నారని అర్థం చేసుకోవాలి. అంతకీ అనుమానం ఉంటే లోన్ డాక్యుమెంట్‌ను ఒక్కసారి సమగ్రంగా చదవాలి. ప్రతి ఒక్కరికీ ఆవాసం కల్పించాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం. అందులో భాగంగానే తక్కువ రేటుపై ప్లాట్ రుణాలను బ్యాంకులు మంజూరు చేస్తుంటాయి.

అలాకాకుండా రుణం తీసుకుని కొనే ప్లాట్.. భవిష్యత్తులో లాభం కోసం విక్రయించేది అయితే అందుకు తక్కువ వడ్డీ రేటుపై రుణాలను సమకూర్చిన్న బాధ్యత ప్రభుత్వంపై ఉండదని తెలుసుకోవాలి. ఇంటిని నిర్మించేట్టయితే బ్యాంకులకు రుణం చెల్లింపులపై భరోసా లభించడం కూడా తక్కువ రేటుకు ఇవ్వడానికి ఒక కారణం. పైగా ఇంటి నిర్మాణం చేస్తే దానిపై ఎంతో కొంత ఆదాయం లభిస్తుంది. లేదంటే అందులో నివాసం ఉంటే రుణ గ్రహీత ఇంటి అద్దె రూపంలో కొంత ఆదా చేసుకోవచ్చు. ఆ మొత్తాన్ని రుణ ఈఎంఐల చెల్లింపునకు వెసులుబాటుగా బ్యాంకులు చూస్తాయి.

ఒక్కటే రుణం?

కొన్ని బ్యాంకులు ప్లాట్ కొనుగోలుకు, తర్వాత అందులో ఇంటి నిర్మాణానికీ రుణం ఇస్తున్నాయి. ఎన్‌బీఐ అయితే ప్లాట్ కొనుగోలుకు రుణం మంజూరు చేసిన 2-3 ఏళ్ల తర్వాత గృహ రుణాన్ని జారీ చేస్తోంది. కానీ, ఈ రెండు రుణాలకు వేర్వేరు ఖాతాలు ఉంటాయి. వడ్డీ రేటులోనూ స్వల్ప వ్యత్యాసం ఉంటుంది. కానీ, కొన్ని బ్యాంకులు ఒక్కటే రుణం ఇచ్చేందుకూ ముందుకు వస్తున్నాయి. ఒప్పందంలో ఇందుకు సంబంధించి వివరాలు ఉంటాయి. మంజూరు చేసే రుణంలో ప్లాట్‌కు ఎంత, ఇంటి నిర్మాణానికి ఎంతన్న వివరాలు కూడా ఉంటాయి.

పన్ను ప్రయోజనాలు

ప్లాట్ కొనుగోలుకు రుణం తీసుకుని చేసే చెల్లింపులపై ఎటువంటి పన్ను ప్రయోజనాలు లేవు. పన్ను ప్రయోజనం కావాలనుకుంటే ఒక్కటే రుణంగా (ప్లాట్, ఇల్లు) తీసుకుని వెంటనే ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించడం ఒక్కటే మార్గం. అప్పుడు అసలు, వడ్డీ చెల్లింపులపై ఒక ఏడాదిలో రూ.3.5 లక్షల వరకు పన్ను ప్రయోజనాలు లభిస్తాయి.

వీటిని గుర్తుంచుకోవాలి..

- ప్లాట్‌లో ఇంటిని నిర్మించేట్టు అయితేనే రుణం తీసుకోవాలి.
- ప్లాట్, ఇంటి నిర్మాణానికి కలిపి ఒక్కటే రుణం మంజూరు చేస్తుంటే.. ముందు ప్లాట్ కోసం ఒక పర్యాయం, ఇంటి నిర్మాణ సమయంలో మిగిలిన భాగాన్ని బ్యాంకులు ఇస్తాయి. ఇంటి నిర్మాణానికి కూడా ముందుగానే రుణం తీసుకుంటే వడ్డీ భారం ఎక్కువ అవుతుంది.
- ఒకవేళ రుణంపై ప్లాట్‌ను కొనుగోలు చేసిన ఏడాది లేదా రెండేళ్లకు ఇల్లు కట్టకుండానే విక్రయించారనుకోండి. అప్పుడు బ్యాంకు నిబంధనలు ఏం చెబుతున్నాయో విచారించాలి. అటువంటప్పుడు వాటిని సాధారణ/పర్సనల్ లోన్‌గా పరిగణించి అదనపు వడ్డీ, చార్జీలు వసూలు చేయవచ్చు.
- ప్లాట్ లొకేషన్ కూడా కీలకం. మున్సిపాలిటీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే కొనుగోలు చేస్తున్న ప్లాట్ ఉండాలి. గ్రామాల్లో ప్లాట్ కొనుగోలుకు రుణం మంజూరు కాదు.
- అలాగే, పారిశ్రామిక ప్రాంతంలోని ప్లాట్‌కు, వ్యవసాయానికి వినియోగించే ప్లాట్‌కు కూడా రుణం మంజూరు కాదు.
- ఇంటి కోసం రుణాన్ని 30 ఏళ్ల కాలవ్యవధిపైనా తీసుకోవచ్చు. అదే ప్లాట్ రుణం 15-20 ఏళ్లకే పరిమితం అవుతుంది.
- ప్లాట్ రుణానికి గరిష్ట పరిమితి కూడా ఉంది. రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు బ్యాంకులు పరిమితులు విధిస్తున్నాయి.
- రుణాన్ని ముందుగా చెల్లిస్తే అదనపు చార్జీలు చెల్లించాలేమో విచారించుకోవాలి. ఈ చార్జీలపై అధికారులను అడిగి తెలుసుకోవాలి.
- కొనుగోలు చేస్తున్న ప్లాట్‌కు రుణం వస్తుందా? లేదా? ముందే స్పష్టం చేసుకోవాలి.

పెట్టుబడి కోసం అయితే..?

ఇంటి నిర్మాణానికి కాకుండా పెట్టుబడి కోణంలో ప్లాట్‌ను కొనుగోలు చేద్దామనుకుంటే.. అందుకు ప్రత్యామ్నాయాలను చూడాల్సి ఉంటుంది. అప్పటికే మీకు ఏదైనా ప్రాపర్టీ ఉంటే.. లోన్ ఎగైనెస్ట్ ప్రాపర్టీ (ఎల్‌ఏపీ)ని తీసుకోవచ్చు. నివాస, వాణిజ్య ప్రాపర్టీలను బ్యాంకులకు హామీగా ఉంచితే, రుణం లభిస్తుంది. ఇలా తీసుకునే రుణాన్ని ఏ అవసరం కోసమైనా వినియోగించుకునే స్వేచ్ఛ రుణగ్రహీతకు ఉంటుంది. 15 ఏళ్ల కాల వ్యవధిపై ఈ రుణం లభిస్తుంది. ప్రాపర్టీ ఏమీ లేని వారు.. బంగారం ఉంటే దాన్ని తనఖా ఉంచి రుణాలను తీసుకోవచ్చు. బ్యాం కులు బంగారం రుణాలను 7.2-7.8శాతానికే ఆఫర్ చేస్తున్నాయి. వీటి కాల వ్యవ్య ది 1-3 ఏళ్లే ఉంటుంది. కాల వ్యవధి తర్వాత చెల్లించే వెసు లుబా టు లేకపోతే రెన్యువల్ చేసుకోవచ్చు. ఏ మార్గం లేకపోతే, ప్లాట్ చౌకగా వస్తుంటే చివరిగా వ్యక్తిగత రుణం కూడా ఒక ఆప్షన్ అవుతుంది. కాకపోతే 10-12శాతం వరకు వడ్డీ రేటు భరించాల్సి ఉంటుంది.

ఆదాయపు పన్నుపై నాట్స్ వెబినార్

- తెలుగు వారి కోసం నాట్స్ హ్యూస్టన్ విభాగం నిర్వహణ

రాజధాని వార్తలు, డెస్క్: అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా ఆన్ లైన్ వేదికగా ఆదాయపు పన్ను విషయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై నాట్స్ హ్యూస్టన్ విభాగం వెబినార్ నిర్వహించింది. ఈ వెబినార్ లో ముఖ్య అతిథిగా ప్రఖ్యాత ఆదాయ, వృత్తి పనుల నిపుణులు, అనిల్ గ్రంధి పాల్గొన్నారు. ఆదాయపు పన్ను విషయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై దిశా నిర్దేశం చేశారు. అమెరికాలో మిలియన్ డాలర్ స్కీం, రాత్ ఐఆర్ఏ వంటి పథకాల గురించి వివరించారు. భారత దేశం నుంచి బహుమతి రూపేణా నిధులని ఎలా తీసుకురావాలనే అంశంపై స్పష్టంగా తెలిపారు. వెబినార్ ద్వారా పాల్గొన్న వందలాది తెలుగు వారికి ఆదాయపు పన్ను ఆర్థిక అంశాలపై అనిల్ గ్రంధి పూర్తి అవగాహన కల్పించారు. వీక్షకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

నాట్స్ బోర్డుకు ఎంపికైన సుమిత్ అరిగపూడి హ్యూస్టన్, గ్రేటర్ హ్యూస్టన్ ప్రాంతంలో నాట్స్ చేపడుతున్న కార్యక్రమాలను ఈ వెబినార్‌లో వివరించారు. నాట్స్ బోర్డు సభ్యులు, సునీల్ పాలేరు గారు, సహ కోశాధికారి హేమంత్ కొల్ల నాట్స్ సామాజిక మాధ్యమ విభాగ ఇంచార్జ్ శ్రీనివాస్ కాకుమాను హ్యూస్టన్ విభాగ సమన్వయకర్త , శ్రీవీరు కంకటాల తదితరులు ఈ వెబినార్ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. దాదాపు రెండుగంటలపాటు జరిగిన ఈ వెబినార్ ఎంతో ఉపయుక్తంగా ఉందని ఈ వెబినార్‌లో పాల్గొన్న సభ్యులు తెలిపారు. ఈ వెబినార్‌కు హ్యూస్టన్ విభాగం సహ సాంస్కృతిక సమన్వయకర్త సత్య దీవెన వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ వెబినార్ నిర్వహణలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి నాట్స్ బోర్డ్ ఛైర్ విమెన్ అరుణగంటి, నాట్స్ అధ్యక్షుడు విజయ్ శేఖర్ అన్నే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

rajadhanivartalu.com

DTP MULTI COLOUR DESIGNING
VSD PRASAD
Vijayawada
98486 71569

POSH LOOK: Wholesale dealer
Marble Sheets for walls
Furnitue, Floorings
Contact Devamani: 9123587665, Vijayawada

K Real Estate Consultants
Srinivas: 93912 73419

RAJADHANI CLASSFIED Ad. Call
9440662699 rajadhanivartalu.com

విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిడికె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666
ఇమెయిల్:
info.guntur@gemspublicschools.co.in
వెబ్ : gemspublicschool-guntur.co.in
ఫేస్బుక్ : @gpsguntur

హాస్పిటల్స్

- అక్షఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యంఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాధ్, 9032990138
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి 7981075683, 9652246869
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 8008685824
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

సంస్థలు / విక్రేతలు

- వైస్సార్ బహుజన సంక్షేమ సంఘం, 6305479394
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- దివ్య వెడ్డింగ్ కార్డ్స్ విజయవాడ 0866-2479651
- ఫీల్మ్ దర్శకత్వం, ఫిరోజ్, 9246400125
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా, యస్ రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్స్, 001-2489965595
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పాట్లాబత్తిని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- శాంతిదూత మినిస్ట్రీస్ , మంగళగిరి , 9110521321
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్నన్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

కావలెను
■ కోటక్ బ్యాంకు అనుబంధ సంస్థ లో పనిచేయుటకు అనుభవంగల రిటైర్డ్, విఆర్ఎస్ టీచర్స్ & గృహిణులు కావలెను. అర్హత : ఎస్ఎస్సి టు పీజీ వరకు ఫోన్: 8919728149

- ముస్లిం వివాహ వేదిక వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ 94412 83720
- ఏపీ ముస్లిం మాట్రిమోనియల్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ 70135 92689 (వరకట్నం ఆశించనివారి వివాహ వేదిక)

- Apartment for Sale
Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750 Northeast facing
* Car parking available * 3rd floor, 3 bed rooms * Apartment construction in 2017, 4 years old, Call : 9440662699

మార్చి 31లోగా ఈ పనులు పూర్తి చేయండి లేకపోతే మీకే నష్టం..!

రాజధాని వార్తలు, డెస్క్: ప్రతి ఏడాదిలో కొత్త నెల వచ్చింది అంటే చాలు దేశంలో కొత్త నిబనంధనలు అమలులోకి వస్తాయి. రాబోయే ఏప్రిల్ నెల నుంచి కూడా అనేక కొత్త నిబంధనలు అమలులోకి రానున్నాయి. ముఖ్యంగా, మార్చి 31కి ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి అవుతుంది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభకానుంది. పాత నిబంధనలు స్థానంలో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చేస్తాయి. అందుకే, ప్రతిఒక్కరూ తమ ఆర్థిక ప్రణాళిక విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన సమయం కూడా ఇదే. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న సమయంలో కొన్ని ఆర్థిక ప్రణాళికలకు సంబంధించిన ముఖ్యమైన పనులను తప్పక పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకపోతే ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

పన్ను మినహాయింపుల కోసం

ఈ ఆర్థిక సంవత్సరంలో సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపు వర్తించే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, జాతీయ పింఛన్, జాతీయ ఫించను స్కీమ్, సుకన్య సమృద్ధి యోజన, ఈఎల్ఎస్ఎస్ ఇలా అనేక స్కీమ్‌లలో మదుపు చేసేందుకు అవకాశం ఉంది. ఇంకా సెక్షన్ 80సీ పరిమితి రూ.1,50,000 పూర్తి కాకపోతే.. అనుకూలమైన పెట్టుబడి స్కీమ్‌ను ఎంచుకోవచ్చు. ఇప్పటికే తీసుకున్న పీపీఎఫ్, ఎన్‌పీఎస్, ఎస్ఎస్‌వై స్కీమ్‌లలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఒకసారైనా మదుపు చేయకపోతే మార్చి 31లోపు తప్పనిసరిగా కనీస మొత్తం అయినా పెట్టుబడి పెడితే మంచిది.

ఆధార్-పాన్ లింక్

మీరు ఇంకా మీ పాన్ నెంబర్‌ను మీ ఆధార్ నెంబర్‌తో లింకు చేయకపోతే మీరు మార్చి 31, 2022 వరకు చేసుకోవచ్చు. ఈ తేదీలోగా లింక్ చేయకపోతే, మీ పాన్ నెంబర్ ఇన్ యాక్టివ్ అయ్యే అవకాశం ఉంది. మీరు రూ.1,000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మీ పాన్ నెంబర్ పనిచేయకపోతే షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ లేదా ఇతర సెక్యూరిటీలు వంటి ఆర్థిక లావాదేవీల్లో పెట్టుబడి పెట్టడానికి మీకు అవకాశం ఉండదు. అలాగే, మీకు ఎటువంటి రుణాలు కూడా రాకపోవచ్చు.

ఐటీఆర్ ఫైలింగ్

ఐటీఆర్ ఫైలింగ్ 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మీరు ఇంకా ఐటీ రిటర్న్ ఫైల్ చేయకపోతే మీకు మరో మంచి అవకాశం ఉంది. లేట్ రిటర్న్ దాఖలు చేయడానికి మీకు మార్చి 31, 2022 వరకు సమయం ఉంది. ఫైల్ చేయకపోతే తర్వాత లావాదేవీల విషయాలలో ఇబ్బందులు ఎదుర్కొవచ్చు. 1961లోని సెక్షన్ 234ఎఫ్ ప్రకారం.. ఐటీ రిటర్న్ ఆలస్యంగా దాఖలు చేయరాదు. అలా చేస్తే.. రూ.10,000 వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

కేవైసీ అప్‌డేట్

మీ బ్యాంకులో మీ అకౌంట్‌కు కేవైసీ పూర్తి చేసుకోండి. పాన్, ఆధార్, చిరునామా ధృవీకరణతో పాటు బ్యాంకు అడిగిన ఇతర వివరాలను మార్చి 31లోపు పూర్తి చేసుకోండి.

కరివేపాకు పొడి ఉదయం, రాత్రి ఒక్కో టీ స్పూన్ తీసుకున్నారంటే తియ్యటి కబురు

రాజధాని వార్తలు, డెస్క్: **కరివేపాకు పరిశోధనల్లో భాగంగా 43 మంది డయాబెటిస్ వ్యాధిగ్రస్తులతో నిర్వహించిన అధ్యయనంలో అనేక మంచి ఫలితాలు నిర్ధారణగా తెలిశాయి. వారందరికీ కరివేపాకు పొడి ఉదయం ఒక టీ స్పూన్, రాత్రి ఒక టీ స్పూన్ ఇచ్చి ఫలితాలను గమనించారు. బ్లడ్ షుగర్ స్థాయిలు తగ్గుముఖం పట్టడం మొదలైంది.**

నెల రోజుల్లో రక్తంలో చక్కెర స్థాయిలు (గ్లూకోజ్ స్థాయిలు) క్రమబద్ధంగా మారడంతోపాటు జీర్ణక్రియ ఇతర జీవక్రియలు కూడా మెరుగయ్యాయి. మనుషుల మీద ప్రయోగించడానికి ముందు ఎలుకల మీద కూడా ముప్పైరోజుల అధ్యయనం చేశారు. మొత్తంగా తెలిసిందేమిటంటే... డయాబెటిస్‌కు ప్రస్తుతం వాడుకలో ఉన్న మందులకంటే కరివేపాకు వైద్యం మెరుగైన ఫలితాలనిస్తోంది అని. అలాగని డాక్టర్ సలహా తీసుకోకుండా మందులు మానేయకూడదు. పైన చెప్పిన విధంగా రోజూ కరివేపాకు తీసుకుంటూ గ్లూకోజ్ స్థాయిలను నమోదుచేసుకుంటూ ఉండాలి. ఆ చార్ట్‌ను అనుసరించి మీ దేహంలో ఇతర ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని డాక్టర్‌లు డయాబెటిస్ మాత్రల మోతాదును నిర్ణయిస్తారు. కాబట్టి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూర్చే కరివేపాకును తీసిపడేయకండి!

రాగిజావ

రాగిజావను పాలు, బెల్లం, యాలకుల పొడితో కలిపి కాచుకుని తాగే అలవాటు ఉందా.. అయితే



రాజధాని వార్తలు, డెస్క్: వేసవి కాలం రాగానే చాలామంది రాగిజావ తాగుతుంటారు. రాగిజావ నిజంగా ఆరోగ్య ప్రదాయినే. వేసవిలో రోజుకోసారి రాగిజావ తీసుకోవడం వల్ల కడుపులో చల్లగా ఉండటంతోపాటు మరెన్నో లాభాలు ఉన్నాయి. ఆ లాభాలేమిటో చూద్దాం...

- రాగుల్లో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీన్ని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి.
- వీటిలో ఐరన్ కూడా ఎక్కువే. కాబట్టి రక్తహీనతతో బాధపడేవారు తమ ఆహారంలో దీన్ని తరచూ తీసుకోవడం మంచిది.
- రాగి పిండిలో విటమిన్%--%సి కూడా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతోపాటు చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.
- రాగులు లేదా రాగిజావ తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి.
- బరువు తగ్గాలనుకునేవారికి రాగి జావ లేదా రాగిసంగటిగానూ తీసుకోవడం వల్ల పొట్ట నిండినట్లుగా అనిపించి ఎక్కువ ఆహారం తీసుకోరు. అందువల్ల త్వరగా బరువు తగ్గుతారు.
- రాగిపిండిలో పలు రకాల అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనలోని ఒత్తిడీ, ఆందోళనలను తగ్గిస్తాయి.
- అంతేకాదు కండరాల ఆరోగ్యానికీ, రక్తం తయారవడానికీ, జీవక్రియలు సాఫీగా జరగడానికి తోడ్పడతాయి.
- దీనిలో మాంసకృత్తులు కూడా మెండుగా ఉంటాయి. కాబట్టి ఈ చిరుధాన్యాన్ని తీసుకోవడం వల్ల పోషకాహార లోపం తలెత్తదు.
- రక్తంలో కొలెస్ట్రాల్స్‌ను తగ్గిస్తుంది. అలా గుండెజబ్బులు రాకుండా కూడా చూసుకోవచ్చు.
- అల్పాహారం తీసుకోవడం కుదరనివారు రాగులతో సమానంగా దంపుడు బియ్యం కలిపి మర పట్టించి, జావ కాచుకుని తాగితే ఎక్కువసేపు ఆకలి కాదు. నీరసం రాకుండా ఉంటుంది.
- బీపీ ఉండి, మధుమేహం లేనివారు రాగిజావను పాలు, బెల్లం, యాలకుల పొడితో కలిపి కాచుకుని తాగవచ్చు. ఇది పిల్లలకు కూడా మంచిది.
- షుగర్ ఉన్న వారు తీపికి బదులుగా మజ్జిగ, ఉప్పుతో తీసుకోవాలి.

రాష్ట్ర పద్మశాలి సంఘంలో సత్తెనపల్లి వాసులకు చోటు

రాజధాని వార్తలు, మంగళగిరి:: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘంలో సత్తెనపల్లి వాసులకు చోటు లభించింది. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన రంగా సురేష్, సహాయ కార్యదర్శిగా గోలి వంశీకృష్ణ నియమితులయ్యారు. ఇటీవల మంగళగిరిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది. రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ రోజు రంగా సురేష్, గోలి వంశీకృష్ణ నియామక పత్రాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రంగా సురేష్, గోలి వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో తమ నియామకానికి సహకరించిన అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావుకు, గౌరవ అధ్యక్షులు కేవిస్ చక్రధారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం తరఫున త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి పద్మశాలి కులస్తుల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. త్వరలోనే సత్తెనపల్లిలో పద్మశాలీయు ఆత్మీయ సభ నిర్వహిస్తామని.. పద్మశాలీయుల ఐక్యతకు సత్తెనపల్లి నుంచే నాంది పలుకుతామని తెలిపారు. రాష్ట్ర పద్మశాలి కమిటీలో చోటు దక్కించుకున్న రంగా సురేష్, గోలి వంశీకృష్ణను పలువురు పద్మశాలి సంఘం నేతలు అభినందించారు. సత్తెనపల్లి పద్మశాలీయ బహుమత్తమ సంఘం తరఫున పెద్ద శ్రేష్ఠి వంగర సోమసుందరరావు(మధు), ఉమ్మడి శ్రేష్ఠి కాకుమాను జోసఫ్ కుమార్, స్థానిక పద్మశాలీ నేతలు వంగర సదాశివరావు, చిల్లపల్లి శ్రీనివాసరావు, ముసిని బాబు, వంగర శ్రీనివాసరావు, బిట్రా పానకాలు, గంజి వీరాస్వామి, కేశనం నాగార్జున తదితరులు.. రంగా సురేష్, గోలి వంశీకృష్ణను అభినందించారు.

కోచింగ్ లేకుండానే... సివిల్స్, గ్రూప్స్ !

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్.. జాతీయ స్థాయిలో.. అత్యున్నత ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి సివిల్ సర్వీసుల్లోకి.. ప్రతిభావంతులను ఎంపిక చేసే పరీక్ష!

తెలుగు రాష్ట్రాల్లో గ్రూప్1, 2.. ఆర్డీవో మొదలు డిప్యూటీ తహసీల్దార్ వరకూ.. కీలక పోస్టుల భర్తీకి నిర్వహించే ఎంపిక ప్రక్రియ. ఈ పోస్టులకు లక్షల మంది అభ్యర్థులు పోటీపడుతుంటారు. కాబట్టి పోటీ ఎక్కువగా ఉంటుంది. ఎంపిక ప్రక్రియ కూడా క్లిష్టంగానే ఉంటుంది. అందరికీ కోచింగ్ సౌలభ్యం అందుబాటులో ఉండదు. అలాంటప్పుడు మరి ఇంతటి కఠినమైన పరీక్షల్లో విజయం కోచింగ్ లేకుండా సాధ్యమేనా.. అనే సందేహం అభ్యర్థుల్లో వ్యక్తమవుతోంది. శిక్షణ లేకుండా సివిల్స్, గ్రూప్స్ సాధించడం ఎలాగో తెలుసుకుందాం...

- **సివిల్స్, గ్రూప్స్ శిక్షణ లేకుండా సాధించేందుకు మార్గాలు**
- **తెలుగు రాష్ట్రాల్లో గ్రూప్స్‌కు లక్షల మంది హాజరు**
- **పక్కా ప్రణాళిక, వ్యూహాత్మక ప్రిపరేషన్‌తోనే విజయం**

కోచింగ్ తీసుకుని, నిపుణుల సలహాలు, సూచనలు పాటిస్తూ విజయం సాధించాం. అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాం. అయితే శిక్షణ తీసుకున్నా.. అభ్యర్థులకు తమకంటూ స్వీయ ప్రణాళిక, నిర్దిష్ట వ్యూహాలు ఉండాల్సిందే. సివిల్స్, గ్రూప్స్ గత విజేతల్లో పలువురు చెప్పే మాటలు.

ఎలాంటి కోచింగ్ తీసుకోలేదు. నిర్దిష్ట ప్రణాళిక అనుసరిస్తూ.. సొంత ప్రిపరేషన్‌తో స్వప్నాన్ని సాకారం చేసుకున్నాం. ఎలాంటి కోచింగ్ లేకుండా సివిల్స్, గ్రూప్స్‌లో విజయం సాధించి సర్వీసులు సొంతం చేసుకున్న వారు చెప్పే మాట.

ఈ రెండు సందర్భాల్లో మనకు కనిపించే ఉమ్మడి విజయ సూత్రం.. స్వీయ ప్రణాళిక, వ్యూహాలు...

డిగ్రీ పూర్తి చేసుకుంటూనే.. సివిల్స్‌కు,గ్రూప్స్‌కు హాజరవ్వాలనుకునే విద్యార్థుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఇటీవల తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ప్రకటన, అటు ఆంధ్రప్రదేశ్ జాబ్ నోటిఫికేషన్లతో.. సర్కారీ కొలువు సాధించాలని ఆశించే వారి సంఖ్య పెరుగుతోంది. వీరిలో గ్రామీణ ప్రాంత అభ్యర్థులు, ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారు, శిక్షణ సదుపాయాలు సరిగా లేని ఔత్సాహికుల్లో ఆందోళన కొంత ఎక్కువగానే ఉంటుంది. ఇంతటి తీవ్ర పోటీలో కోచింగ్ లేకుండా పోస్టు కొట్టగలమా అనే సందేహం వారిని వెంటాడుతూ ఉంటుంది.

స్టార్ట్ విత్ సిలబస్

సివిల్స్, గ్రూప్స్ ఎంపిక ప్రక్రియ, అందుకు నిర్వహించే రాత పరీక్షలను చూస్తే.. విస్తృతమైన సిలబస్, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. కాబట్టి సొంత ప్రిపరేషన్‌పై ఆధారపడాలనుకునే అభ్యర్థులు ముందుగా రాత పరీక్షలకు సంబంధించి సిలబస్‌ను క్షుణ్ణంగా, లోతుగా పరిశీలించాలి. తమ అకడమిక్ నేపథ్యానికి అనుగుణంగా తమకు అనుకూలంగా ఉండే అంశాలు.. ప్రతికూలంగా లేదా కొత్తగా ఉండే అంశాలు ఏవో గుర్తించాలి. సివిల్స్, గ్రూప్స్ సిలబస్‌లో.. హిస్టరీ, పాలిటీ, జాగ్రఫీ, ఎకానమీ విస్తృతంగా ఉంటాయి. వీటితోపాటు కరెంట్ అఫైర్స్, కాంటెంపరరీ ఇష్యూస్‌కూ ప్రాధాన్యం ఉంటుంది.

పరీక్ష విధానంపై అవగాహన

శిక్షణ తీసుకోకుండా సివిల్స్, గ్రూప్స్‌కు హాజరవ్వాలనుకునే అభ్యర్థులు..తొలుత ఆయా పరీక్ష విధానం తెలుసుకోవాలి. సివిల్స్, గ్రూప్1లో ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ.. ఇలా మూడు దశలు ఉంటాయి. గ్రూప్ 2 ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఇలా సదరు పరీక్షల విధానం, పేపర్లు, సిలబస్ టాపిక్స్ గురించి పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలి. ఇది మున్ముందు సొంతంగా ప్రిపరేషన్ సాగించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. పరీక్ష విధానాన్ని తెలుసుకోవడం వల్ల ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో ఉన్న పేపర్లు, అంశాల గురించి క్షుణ్ణమైన అవగాహన ఏర్పడి.. ప్రిపరేషన్ సమయంలో నిర్దిష్ట వ్యూహంతో చదివే సంసిద్ధత లభిస్తుంది.

పాత ప్రశ్న పత్రాల అధ్యయనం

సివిల్స్, గ్రూప్స్‌కు సొంతంగా సన్నద్ధమవ్వాలనుకునే అభ్యర్థులు..పాత ప్రశ్న పత్రాలను అధ్యయనం చేయడంతోపాటు వాటిని సాధన చేయడం మేలు చేస్తుంది. ఇలా ప్రశ్న పత్రాలను అధ్యయనం చేయడం ద్వారా ఆయా అంశాలకు లభిస్తున్న వెయిటేజీ, ప్రశ్నలు అడుగుతున్న తీరు తెలుసుకోవచ్చు. దీనివల్ల ప్రిపరేషన్ సమయంలో ఏ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి? ఆయా అంశాలను ఏ శైలిలో చదవాలి అనే విషయాలపై స్పష్టత వస్తుంది. కనీసం అయిదేళ్ల పాత ప్రశ్న పత్రాలను సాధన చేస్తే.. ప్రశ్నల సరళిపై పూర్తి అవగాహన లభిస్తుంది.

ప్రామాణిక పుస్తకాలు

సిలబస్, పరీక్ష తీరు, ప్రశ్నల శైలిపై అవగాహన పొందిన తర్వాత.. అభ్యర్థులు ప్రామాణిక పుస్తకాలను సేకరించుకోవాలి. పరీక్ష సిలబస్‌కు అనుగుణంగా ఆయా సబ్జెక్ట్‌లకు సంబంధించి..అన్ని అంశాలు ఉండే పుస్తకాలను సమీకరించుకోవాలి. ఇందుకోసం వీలైతే ప్రత్యేకంగా వారం పది రోజుల సమయం కేటాయించడానికి కూడా వెనుకాడకూడదు. పుస్తకాలు,మెటీరియల్ ఎంపికలో గత విజేతలు లేదా సబ్జెక్ట్ నిపుణుల సలహా తీసుకోవడం మేలు చేస్తుంది.

నిర్దిష్ట స్టడీ ప్లాన్

మెటీరియల్ కూడా చేతిలో ఉంటే.. ఇక ఆయా పోటీ పరీక్షల ప్రిపరేషన్ దిశగా తొలి అడుగు పడినట్లే! సివిల్స్, గ్రూప్స్‌కు సన్నద్ధమయ్యే అభ్యర్థులు తమ ప్రిపరేషన్ శాస్త్రీయంగా, నిర్దిష్ట ప్రణాళికతో ఉండేలా చూసుకోవాలి. అన్ని సబ్జెక్ట్‌లకు సమయం కేటాయించేలా టైమ్ ప్లాన్ రూపొందించుకోవాలి. ప్రతిరోజు, ప్రతి సబ్జెక్ట్ చదివేలా సమయ విభజన చేసుకోవాలి. క్లిష్టమైన అంశాలకు కొంత ఎక్కువ సమయం కేటాయించాలి.

నోట్స్ రాసుకుంటూ

ప్రిపరేషన్ సమయంలో ప్రతి సబ్జెక్ట్‌ను చదువుతున్నప్పుడే.. అందులోని ముఖ్యాంశాలతో సొంత నోట్స్ రాసుకోవాలి. ఈ నోట్స్‌లో సదరు సిలబస్ అంశానికి సంబంధించి సినాప్సిస్,నేపథ్యం,సమకాలీన పరిణామాలు ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయడం వల్ల పరీక్షకు ముందు కీలకంగా భావించే రివిజన్ వేగంగా పూర్తిచేసుకోవచ్చు.

సమాధానాలు రాస్తూ

సివిల్స్, గ్రూప్1 మెయిన్‌లో విజయం సాధించేందుకు సమాధానాలు రాసే నైపుణ్యం చాలా అవసరం. కాబట్టి ప్రతి రోజు తాము చదివిన అంశాలకు సంబంధించి పాత ప్రశ్న పత్రాలు లేదా నమూనా ప్రశ్న పత్రాల ఆధారంగా సమాధానాలు రాసి సరిచూసుకోవాలి. తద్వారా రైటింగ్ స్కిల్స్, ప్రజెంటేషన్ నైపుణ్యాలు మెరుగుపడతాయి. పదిసార్లు చదివిన దానికంటే ఒకసారి రాసిన విషయం మదిలో మరింతగా నిక్షిప్తమై ఉంటుందనే అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు.

సమకాలీన పరిజ్ఞానం

ప్రస్తుతం సివిల్స్, గ్రూప్స్ పరీక్షల శైలిని పరిశీలిస్తే.. అభ్యర్థులు సమకాలీన పరిజ్ఞానంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. ట్రెండింగ్ టాపిక్స్‌కు సంబంధించి టీవీ డిబేట్స్, న్యూస్ పేపర్ అనాలిసిస్‌లను అనుసరించాలి. ఇవి ఆయా అంశాలపై లోతైన అవగాహన పొందేందుకు ఆస్కారం కల్పిస్తాయి.

నిరంతర 'స్వీయ' విశ్లేషణ

స్వీయ ప్రిపరేషన్‌తో అడుగులు వేసే అభ్యర్థులు.. తమ ప్రిపరేషన్, అవగాహన స్థాయిపై నిరంతరం స్వీయ విశ్లేషణ, సమీక్ష చేసుకోవాలి. అందుకోసం నమూనా ప్రశ్న పత్రాలను సాధించడం, తాము చదివిన టాపిక్స్‌కు సంబంధించి ప్రశ్నలు అడిగే అవకాశం ఉన్న వాటికి సమాధానాలు రాయడం చేయాలి. ఆ తర్వాత వీటిని మూల్యాంకన చేసుకుని తమ స్థాయిని విశ్లేషించుకోవాలి.

మెంటారింగ్

స్వీయ ప్రిపరేషన్ సాగించే అభ్యర్థులు మెంటారింగ్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గత విజేతలు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్‌తో సంప్రదింపులు సాగించేలా ఏర్పాటు చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. తద్వారా అభ్యర్థులు తమ ప్రిపరేషన్ సమయంలో నిరంతరం వారితో సంప్రదిస్తూ తమకు ఎదురయ్యే సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. అదే విధంగా తమ ప్రిపరేషన్ స్థాయిపై కచ్చితమైన విశ్లేషణ, అవగాహన పొందేందుకు కూడా ఈ మెంటారింగ్ సౌకర్యం ఉపయోగపడుతుంది.

ఆన్‌లైన్ సదుపాయాలు

ప్రస్తుతం సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు పలు ఆన్‌లైన్ సాధనాలు అందుబాటులోకి వచ్చాయి. యూట్యూబ్‌లో ఉచితంగానే పరీక్షలకు ఉపయోగపడే సమాచారం లభిస్తోంది. సబ్జెక్ట్ నిపుణులు ఇచ్చే సలహాలు, సూచనలు పొందే అవకాశం కూడా ఉంది. కరెంట్ అఫైర్స్, జనరల్ ఎస్సే తదితర విభాగాలకు సంబంధించి ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని కూడా సదరు ఆన్‌లైన్ పోర్టల్స్ అందిస్తున్నాయి. ఫలితంగా అభ్యర్థులు కూడా అప్‌డేటెడ్ నాలెడ్జ్‌తో ముందుకు సాగే అవకాశం ఉంటుంది.

ఓర్పు, సహనం కీలకం

స్వీయ ప్రిపరేషన్‌తో సివిల్స్, గ్రూప్స్‌కు సన్నద్ధమవ్వాలనుకునే అభ్యర్థులకు ఓర్పు, సహనం ఉండాలి. ఎందుకంటే.. ఈ పరీక్షల ఎంపిక ప్రక్రియ సుదీర్ఘంగా సాగుతుంది. కొన్ని సందర్భాల్లో సహనానికి పరీక్షగానూ మారుతుంది. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మానసిక సమతుల్యత పాటించడం ఎంతో అవసరం. ఓర్పుగా, సహనంతో అడుగులు వేయాలి. అభ్యర్థులు తమ లక్ష్య సాధన దిశగా అన్ని ఆటుపోట్లు తట్టుకుంటూ.. ఏకాగ్రత కోల్పోకుండా అడుగులు వేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా క్లిష్టంగా భావించే అంశాలను చదివేటప్పుడు బోర్‌గా ఫీలవడం లేదా ఈ పరీక్షలో విజయం సాధించగలమా? అనే సందేహం తలెత్తుతుంది. వీటిని తట్టుకునే ఆత్మవిశ్వాసం, నిబ్బరం పెంపొందించుకోవాలి. ఎలాంటి అంశాన్నయినా చదవగలం అనే ఆత్మస్థైర్యం సొంతం చేసుకోవాలి. ఇలా సిలబస్ విశ్లేషణ నుంచి పరీక్ష రోజు వరకూ.. పక్కా ప్రణాళికతో, ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే విజయం సాధించే అవకాశాలు మెరుగవుతాయి. ఒకవేళ విజయం లభించకపోయినా.. తదుపరి యత్నంలో, భవిష్యత్‌లో ఈ ప్రిపరేషన్ అనుభవం ఉపయోగపడుతుంది.

స్వీయ సన్నద్ధత ప్రధానం

కోచింగ్ తీసుకున్నా.. తీసుకోకపోయినా.. సివిల్స్, గ్రూప్స్ వంటి పరీక్షల్లో విజయానికి స్వీయ సన్నద్ధత, స్వీయ నైపుణ్యాలు ఎంతో ముఖ్యం. కోచింగ్ వల్ల మనం ఏ దారిలో నడవాలో తెలుస్తుంది. ఆ దారిలో ఎదురయ్యే ఒడిదుడుకులను అధిగమించడం, గమ్యాన్ని చేరుకోవడం అభ్యర్థుల చేతుల్లోనే ఉంటుంది. కాబట్టి కోచింగ్ తీసుకుంటేనే విజయం సాధిస్తామనే ఆందోళన వీడాలి.

సీహెచ్. యశ్వంత్‌కుమార్ రెడ్డి, సివిల్స్ 2021 విజేత (93వ ర్యాంకు)

జెమ్స్ స్కూల్

సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510, ఆంధ్రప్రదేశ్

అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666 ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666

వైసీపీలో విభేదాలు: గుంటూరు జిల్లా: తాడికొండ నియోజకవర్గ వైసీపీలో ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిపై సొంతపార్టీ నేతలు తిరుగుబాటు చేశారు. ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరికి వ్యతిరేకంగా పలు గ్రామాల్లోని నాయకులు సమావేశమై ఆవేదన వెళ్లగక్కారు. ఎమ్మెల్యే శ్రీదేవి ఒంటెద్దు పోకడలకు నిరసగా తాడికొండ మండలంలోని వైసీపీ నేతలు, కార్యకర్తలు సమావేశమయ్యారు. గుంటూరులోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఈ అసమ్మతి నేతల సమావేశానికి పలు గ్రామాల నుంచి వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న నాయకులను కాదని, ఇద్దరు ముగ్గురు వ్యక్తులను పక్కన పెట్టుకుని వారు చెప్పినట్టుగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని పార్టీ నాయకులు మండిపడుతున్నారు.

స్కాలర్‌షిప్‌లు అందిస్తోన్న ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ

రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్: రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి తమ సంస్థలో చదువుకోదల్చిన అంతర్జాతీయ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందిస్తామని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ (ఎఫ్ఏయూ) ప్రకటించింది. ఈ స్కాలర్‌షిప్ నాలుగేళ్లు లేదా ఎనిమిది సెమిస్టర్ల పాటు అందుతుంది. ఒక్కో విద్యార్థికి గరిష్టంగా కోర్సు పూర్తయ్యేలోపు 24 వేల డాలర్ల స్కాలర్‌షిప్ అందుతుంది. ఈ ఉపకార వేతనం అందడం ద్వారా విద్యార్థులకు చదుకు కోసం అయ్యే ఖర్చు చాలా వరకు తగ్గుతుంది.

ఎఫ్ఏయూ స్కాలర్‌షిప్ పొందాలంటే..

విద్యార్థులు తప్పనిసరిగా మే 1 నాటికి దరఖాస్తు పూర్తి చేసి ఉండాలి. - జీపీఏ స్కోర్ యూఎస్ గ్రేడింగ్ స్కేల్ పై కనీసం 3.5 నుంచి 4.0 వరకు ఉండాలి. అప్లికేషన్ మెటీరియల్స్ అన్నీ స్వీకరించిన తరువాత, అది సమగ్రంగా ఉందని యూనివర్సిటీ భావించిన తరువాత, నాలుగు వారాల్లోగా స్కాలర్ షిప్ సెలెక్షన్స్ తెలియజేస్తామని యూనవర్సిటీ ప్రతినిధులు తెలిపారు. అండర్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్లు పొందే భారతీయ విద్యార్థులు ఇతర అంతర్జాతీయ స్కాలర్ షిప్స్ కూడా పొందే అవకాశం ఉంది.

అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిల్లో 170కిపైగా డిగ్రీలతో ఉన్న ఎఫ్ఎయూతో స్టడీ గ్రూప్ భాగస్వామ్యం భారతీయ విద్యార్థుల విద్య, కెరీర్ ఆకాంక్షలను మరింత బలోపేతం చేస్తుందని స్టడీ గ్రూప్ రీజనల్ డైరెక్టర్ ఇండియా శ్రీ కరణ్ లలిత్ తెలిపారు.

అదే నిజమైతే నన్ను ఉరితీయండి-ఫరూఖ్

న్యూఢిల్లీ : కశ్మీరీ పండిట్ల వలసలకు నేనే కారణమని రుజువైతే, ఉరితీయండి అంటూ జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా సవాల్ విసిరారు. 'ద కశ్మీర్ ఫైల్స్' రేపుతున్న ప్రభంజనం నేపథ్యంలో ఆయన స్పందించారు. నిజాయతీపరులైన న్యాయమూర్తి లేదా కమిటీతో దర్యాప్తు చేయిస్తే అసలు విషయాలు బయటపడతాయని, ఎవరు బాధ్యులన్నది తెలుస్తుందని చెప్పారు. విచారణకు తాను సిద్ధమని, కానీ, ఏమీ తెలియని అమాయకులను ఇందులో ఇరికించి బలి చేయవద్దని కోరారు. కశ్మీరీ పండిట్ల వలసలకు తాను ఎలాంటి కారణమూ కాదన్నారు. నిజానిజాలేంటో తెలియాలంటే ఆనాటి ఇంటెలిజెన్స్ బ్యూరో అధిపతి లేదా ఆనాడు కేంద్ర మంత్రిగా ఉన్న ప్రస్తుత కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌ను అడగాలని చెప్పారు. ఒక్క కశ్మీరీ పండిట్లకే జరిగిన అన్యాయాన్నే కాకుండా సిక్కులు, ముస్లింలకూ జరిగిన అన్యాయాలనూ నిజనిర్ధారణ కమిటీ వెల్లడించాలన్నారు. 'ది కశ్మీర్ ఫైల్స్' సినిమా రెచ్చగొట్టేలా ఉందని, అది కేవలం ప్రచారం కోసం తీసిందని ఆయన కొట్టిపారేశారు. హిందువులు, ముస్లింలకు జరిగిన ఆనాటి విషాదాన్ని ఇప్పుడు తెరపైకి తెచ్చి సొమ్ము చేసుకోవాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఆ ఘటనను తలచుకుంటే ఇప్పటికీ తన గుండె తరుక్కుపోతుందని ఫరూక్ వాపోయారు.

ఘనంగా తానా సౌత్ సెంట్రల్ మహిళా దినోత్సవ వేడుకలు

రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' సౌత్ సెంట్రల్ టీం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు మహిళా సాధికారతకు ప్రతిబింబం అనేలా ఘనంగా నిర్వహించారు. మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ నగరంలో తానా సౌత్ సెంట్రల్ ప్రాంతీయ సమన్వయకర్త కిషోర్ యార్లగడ్డ, మహిళా సమన్వయకర్త కిరణ్మయి బిత్ర మార్చి 11న ఈ వేడుకలను నిర్వహించారు.

స్థానిక హిందూ టెంపుల్ కమ్యూనిటీ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకలను టెంపుల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్యలక్ష్మి నాయుడు, తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, 2017 తానా కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ కూర్మనాథ్ చదలవాడ.. స్థానిక తానా నాయకులు రాజా సూరపనేని, విజయ్ సాక్షి, మురళి పుట్టగుంట, ఏమాష్ గుత్త, కిశోర్ ఎరపోతిన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ.. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి 'బ్రేక్ ది బయాస్' అనే థీమ్‌తో ఈ వేడుకలు నిర్వహించడాన్ని అభినందించారు. అలాగే అన్ని విషయాలలోనూ మహిళలను ప్రోత్సహిస్తూ వారికి పెద్దపీట వేయడంలో తానా ఎప్పుడూ ముందుందన్నారు. వెంకట్ బిత్ర, కిషన్ బాగం, రామ్ కొల్లూరు, వెంకట్ గౌని, రామకృష్ణ కృష్ణస్వామి, నరేష్ అనతు మరియు నరేష్ జాస్తి రిజిస్ట్రేషన్ ఏరియాలో సహాయం చేసారు.

సుమారు 600 మంది పాల్గొన్న ఈ వేడుకలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథుల ఉపన్యాసాలు, సరదా సరదాగా ఆట పాటలు, రాఫుల్ బహుమతులు, వైవిధ్యమైన శ్రీవారికి ప్రేమలేఖ, హెల్దీ కుకింగ్, పెయింటింగ్, నారీ శక్తి, ట్రెజర్ చెస్ట్, బొమ్మ బ్లాక్ బస్టర్ వంటి పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను సత్కరించారు.

వ్యాఖ్యాత సాహిత్య వింజమూరి మరియు గాయకులు శ్రీకాంత్ సందుగు తమ ఆట పాటలతో ప్రేక్షకులతో మమేకమై ఆద్యంతం కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. కొన్ని పాటలకు మహిళలందరూ డాన్స్ చేస్తూ ఆహ్లాదంగా గడిపారు. చివరిగా స్పాన్సర్స్ మరియు శ్రీనివాస్ పర్వతనేని, శేషు ఇంటూరి, మురళి పుట్టగుంట, రామ్మోహన్ పదురు, అలాగే హాజరైన మహిళామణులు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతంగా ముగించారు.

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా - ఉగాది ఉత్తమ రచనల పోటీ

రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు 27వ ఉగాది ఉత్తమ రచనల పోటీ నిర్వహిస్తున్నారు. స్నేహపూర్వకమైన ఈ "పోటీ కాని పోటీలో" రెండు విభాగాలు ఉన్నాయి. ప్రధాన విభాగంలో భారతదేశం మినహా విదేశాలలో ఉన్న తెలుగు రచయితల నుంచి అముద్రిత రచనలని ఈ పోటీకి ఆహ్వానిస్తున్నారు. కథలు, కవితల విభాగాల్లో ఎంట్రీలు పంపవచ్చు. బహుమతిగా 116 డాలర్లు అందిస్తారు.

యూనికోడ్: ఒకే రచయిత ఒక్కొక్క ప్రక్రియకి ఒక రచన మాత్రమే పంపించాలి. వీలయినంత వరకూ అన్ని రచనలూ యూనికోడ్ (గౌతమి ఫాంట్స్) లో మాత్రమే పంపించాలి. చేతివ్రాతలో కథలు పదిహేను పేజీల లోపు, కవితలు ఐదు పేజీలు లోపుగా ఉండాలి. PDF, JPEG లలో పంపించినా ఆమోదిస్తారు. తమకు నచ్చిన ఇతివృత్తం రచయితలు ఎన్నుకోవచ్చు.

ఏప్రిల్ 1న

విజేతల వివరాలు 2022 ఏప్రిల్ 1న ఉగాది పండుగ రోజు లేదా అంతకు ముందు కానీ ప్రకటించబడతాయి. విజేతల ఎంపికలో న్యాయ నిర్ణేతలదీ, ఇతర విషయాలలో నిర్వాహకులదే తుది నిర్ణయం. 2022 మార్చి 15లోగా ఎంట్రీలు పంపాలి. బహుమతి పొందిన రచనలూ, ప్రచురణ కి అర్హమైన ఇతర రచనలూ కౌముది.నెట్ లోనూ, మధురవాణి. కామ్, తదితర పత్రికలలోనూ ఆయా సంపాదకుల వీలుని బట్టి, కేవలం వారి నిర్ణయానుగుణంగా మాత్రమే ప్రచురించబడతాయి. ఆసక్తి ఉన్న వారు తమ రచనలను sairacha@gmail.com, vangurifoundation@gmail.com ఈమెయిల్ చేయగలరు.

అమరావతి ఉద్యమంపై సినిమా : సెట్స్ పై హీరో - హీరోయిన్లు : టార్గెట్ జగన్ సర్కార్

అమరావతి ఉద్యమ ప్రస్థానం తెరకెక్కనుంది. అసెంబ్లీ వేదికగా సీఎం జగన్ మూడు రాజధానుల ప్రకటన మొదలు..తాజాగా హైకోర్టు ఇచ్చిన తీర్పు వరకు వరుసగా చోటు చేసుకున్న పరిణామాల ఆధారంగా ఈ సినిమా చిత్రీకరిస్తున్నారు. అమరావతికి మద్దతుగా పోరాటం చేసిన ఐక్యకార్యాచరణ సమితి సహకారంతో ఈ సినిమా సిద్ధం అవుతోంది. నిర్మాత రవిశంకర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. కథానాయకుడు నిఖిల్, సీనియర్ నటులు వినోద్ కుమార్, వాణి విశ్వనాథ్‌లపై ఉద్యమ సన్నివేశాలను దర్శకుడు నరేంద్ర చిత్రీకరించారు. సహాయనటులుగా ఉద్యమంలో పాల్గొన్న మహిళలను తీసుకున్నారు. అమరావతి ఉద్యమం ప్రారంభం నుంచి న్యాయస్థానంలో కేసు గెలిచేంత వరకు జరిగిన పరిణామాలను సినిమా రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే విధంగా సినిమా ప్లాన్ చేసారు.

గోవింద్ జైస్వాల్, ఐఏఎస్

నన్ను పేదవాడు.. రిక్షావాలా కొడుకు అని హీనంగా చూశారు.. ఈ కసితోనే ఐఏఎస్ అయ్యానిలా.. గోవింద్ జైస్వాల్

చిన్నతనంలో తనతో పాటు చదువుకుంటున్న స్నేహితుల ఇంటికి ఓ యువకుడి పై వెళ్ళాడు. అప్పుడు అతని స్నేహితుల తల్లిదండ్రులు అభం శుభం తెలియని ఆ యువకుడిపై కోపం చూపించారు.

తమ కుమారుడితో ఎప్పుడూ కనిపించవద్దని హెచ్చరించారు కూడా.. ఎందుకంటే ఆ బాలుడు పేదవాడు.. తండ్రి రిక్షావాలా.. దీంతో అతడిని స్నేహితుల తల్లిదండ్రులు చిన్నచూపు చుశారు. ఈ ఘటన ఆ చిన్నారి యువకుడి మదిలో బలంగా ముద్రించుకుంది. అప్పుడే అనుకున్నాడు తను పెద్దయ్యాక అందరి ముందు గౌరవంగా మంచి స్థాయి లో జీవించాలి అని. అలా నిర్ణయం తీసుకున్న అన్నాయి రాత్రనక పగలనక కష్టపడ్డాడు.. ఇప్పుడు ఇప్పుడు కలెక్టర్ అయ్యాడు. ఆ సక్సెస్ ఫుల్ పర్సన్ ఎవరో కాదు గోవింద్ జైస్వాల్. రిక్షావాలా కొడుకు అనే పేరు నుంచి జిల్ల